## 6వ అధ్యాయము

# ఉపదేశించే పరిచర్య

ఈ పాఠములో ఉపదేశించే పరిచర్య గురించి వేరువేరు విషయాలు పరిశీలిద్దాం. ఉపదేశించే బాధ్యత అపొస్తలది, ప్రవక్తలది, సువార్తికులది,[26] కాపరులది, పెద్దలది మరియు యేసు ప్రభువును నమ్మికొని ఆయనను వెంబడించే ప్రతి ఒక్కరిపైవున్నది. మనమందరము శిష్యులను చేయువారమైయున్నాము. క్రీస్తు ఆజ్ఞాపించిన వన్నిటికి విధేయులుగా ఉండమని శిష్యులకు ఉపదేశించాలి.[27]

శిష్యులను చేయు కాపరులను గూర్చి మీకు ఇంతకుముందు ప్రస్తావించినట్లుగా కాపరి ముందు తాను ఉదాహరణగా ఉండి ఆతర్వాతే బోధించాలి. "అతను ఏదైతే పాటిస్తాడో అదే బోధిస్తాడు." శిష్యులను చేయుటలో ఎంతో విజయం సాధించిన అపొస్తలుడైన పౌలు ఇలా వ్రాస్తున్నాడు:

> "నేను క్రీస్తును పోలి నడుచుకొనుచున్న ప్రకారం మీరును నన్ను పోలి నడుచుకొనుడి." (1కొరింథీ 11:1)

ప్రతి సేవకుడు తాను నడిపించే వారందరితో ఈ విధంగా చెప్పాలి, "నా వలె మీరును నడుచుకొనుడి, యేసును వెంబడింప గోరువారు ఏవిధముగా జీవించాలో తెలుసుకోవాలంటే నన్ను గమనించండి."

పోల్చి చూసుకున్నప్పుడు నేను ఇదివరకు పాస్టరుగా పనిచేసిన ఒక సంఘముతో చెప్పిన మాట నాకు ఇంకనూ జ్ఞాపకమున్నది, "నన్ను వెంబడింపవద్దు, క్రీస్తును వెంబడించండి" నన్ను వెంబడించవద్దు ఎందుకంటే నేను మంచి ఉదాహరణగల జీవితం జీవించటంలేదు, కాబట్టి అని చెబుతూండేవాడిని. వాస్తవానికి నేను క్రీస్తును వెంబడించ వలసినరీతిగా నేను వెంబడించలేదు సరికదా అందరిని నేను చేయనిది మీరు చేయండని నాతప్పు ఒప్పుకుంటువుండేవాడిని. పౌలు చెప్పినదానికి నేను చెప్పిన దానికి చాలా వ్యత్యాసము ఉంది. నిజానికి నేను క్రీస్తును పోలి నడుచుకొనుచున్నానని చెప్పుచూ ఇతరులకు నన్ను పోలి నడుచుకొనుమని చెప్పలేనియెడల మనము సేవలో కొనసాగకూడదు. ఎందుకంటే ప్రజలు మనలను మార్గదర్శకులుగా ఎంచుకుంటారు. "సంఘము నాయకుల ప్రతిబింబము."

---

[26] సువార్తికులు చెప్పే సువార్త ఉపదేశము ఒక బోధన పద్ధతిలో ఉండులాగున భావించి సువార్తికులు బైబిలు సందేశమును ఖచ్చితంగా ఉన్నది ఉన్నట్లుగా ప్రకటించవలెను.

[27] బహిరంగముగా జన సమూహమునకు బోధించవలసిన బాధ్యత విశ్వాసులందరికీ ఇవ్వబడలేదు కాని వారు శిష్యులను తయారుచేయవలసి ఉన్నందున ఒకరికొకరు బోధించే బాధ్యత విశ్వాసులందరికీ ఉన్నది. (మత్తయి 5:19; 28:19-20; కొలస్స 3:16; హెబ్రీ 5:12).

## మాదిరికరమైన జీవితం ద్వార ఐక్యతను ఉపదేశించుట

మాదిరికరమైన జీవితం ద్వారా ఐక్యతను బోధించుట అనే అంశాన్ని కేవలం ''ఐక్యత''కు మాత్రమే ఉపయోగిద్దాము. కాపరులు పెద్దలు మరియు ప్రవక్తలు అందరు వారు కాచుచున్న మంద ఐక్యతగా ఉండాలని కోరుకుంటారు. అంతర్య విభేదాలంటే వారి కేమాత్రం ఇష్టం వుండదు. విభేదాలు ప్రభువుకు ఇష్టంవుండదని వారికి తెలుసు. అన్నిటికంటే ముఖ్యంగా నేను మిమ్మును ప్రేమించిన విధముగా మీరును ఇతరులను ప్రేమించుడి అని యేసు క్రీస్తు ఆజ్ఞాపించాడు (యోహాను 13: 34-35). మనము ఇతరులకు చూపే ప్రేమ, మనలను క్రీస్తు శిష్యులుగా చేస్తుంది. వీటన్నిటిని బట్టి నాయకులందరు వారి వారి మందలను ఒకరిని ఒకరు ప్రేమించుకోవలయునని మరియు ఐక్యతగా ఉండమని ఉపదేశిస్తుంటారు.

కాపరులుగా మన జీవిత విధానము ద్వారా ప్రేమ ఐక్యత గురించి బోధించలేకపోవు చున్నాము. ఉదాహరణకు మనము తోటి కాపరులకు ప్రేమ మరియు ఐక్యత నిజ జీవితంలో ప్రదర్శించలేకపోయిన యెడల మనము భిన్నమైన వర్తమానం మన సంఘస్తులకు అందిస్తున్నాము. మనము చేయనిది వారు చేయాలని ఆశిస్తున్నాము.

నాయకులు ఇతర నాయకులతో ఏవిధంగా ఉండాలి అన్నదానిగురించి, యేసు ఐక్యతను గూర్చిన అతి ప్రాముఖ్యమైన మాటలు నాయకులతో చెప్పాడు. ఉదాహరణకు ప్రభురాత్రి భోజనములో ప్రభువు శిష్యుల పాదాలు కడిగి ఇలా పలికారు:

> బోధకుడనియు ప్రభువనియు మీరు నన్ను పిలుచుచున్నారు. నేను బోధకుడను, ప్రభువును గనుక మీరిట్లు పిలుచుట న్యాయమే! కాబట్టి ప్రభువును బోధకుడనైన నేను మీ పాదములు కడిగినయెడల మీరును ఒకరి పాదములను ఒకరు కడుగవలసినదే (యోహాను 13: 13-15).

కాపరులు ఈ వాక్యభాగమును వారి సంఘములలో వారి మందకు ఒకరిని ఒకరు ప్రేమించుకోమని బోధించుటకు ఉపయోగిస్తారు, అది మంచిదే. దీనిలో ఉన్న మాటలు నాయకులను అనగా 12మంది అపొస్తలులను ఉద్దేశించి పలికినవి . క్రీస్తుకు బాగా తెలుసు, సంఘ నాయకులు విభేదాలతో ఉన్నయెడల ఒకరికొకరు పోటిపడినయెడల ఆయన సంఘము భవిష్యత్తులో ఏదీ సాధించలేదు, తన లక్ష్యాన్ని చేరుకోలేదు మరియు అభివృద్ధి చెందలేదు. అందుకని ఆయన చాలా స్పష్టముగా చెప్పుచున్నారు. ''ఆయన తన నాయకులు తగ్గించుకొని ఒకరికి ఒకరు సేవ చేసుకోవాలని ఆశపడుచున్నాడు''.

ఆ రోజులలోని సాంప్రదాయం ప్రకారం, యింటిలోని పనివాడు చేసే పనులన్నిటిలోకి హీనమైన పని, యింటివారి పాదాలు కడగటం. కనుక యేసు తగ్గింపుతోకూడిన సేవను ప్రదర్శించటానికి ఆవిధంగా చేశాడు. ఆయన వేరొక కాలంలో వేరొక సంస్కృతిగల ప్రదేశములో గనుక ఉండి ఉనింటే ఆయన తన శిష్యుల మరుగుదొడ్డి త్రవ్వటమో లేదా చెత్తకుండిని శుభ్రము చేయటమో చేసివుండేవాడు. ఈ కాలంలో ఎంతమంది నాయకులు అటువంటి ప్రేమ,

తగ్గింపు స్వభావము ఒకరిపట్ల ఒకరు చూపటానికి సుముఖత చూపుతున్నారు?

వారితో గడిపిన ఆ సమయములో ఆయన ఈ సందేశము గురించి పదే పదే చెబుతూవచ్చాడు. శిష్యుల పాదాలు కడిగిన వెంటనే ఆయన తన కాబోయే సంఘ నాయకులతో ఈ విధంగా చెప్పాడు:

> మీరు ఒకరినొకరు ప్రేమింపవలెనని మీకు క్రొత్త ఆజ్ఞ ఇచ్చుచున్నాను,
> నేను మిమ్మును ప్రేమించినట్టే మీరును ఒకరినొకరు ప్రేమింపవలెను.
> మీరు ఒకనియెడల ఒకరు ప్రేమగలవారైనయెడల దీనిబట్టి మీరు
> నా శిష్యులని అందరును తెలిసికొందురనెను (యోహాను 13: 34-35).

ఈ మాటలు ఖచ్చితంగా ఆయన శిష్యులకు వర్తిస్తాయి, కాని వాస్తవంగా అవి నాయకులనుద్దేశించి అనగా వారికి ఇతర నాయకులతో ఉండవలసిన సంబంధమును గురించి ప్రస్తావించబడినవి.

కొన్ని నిమిషముల తరువాత యేసు తిరిగి ఈవిధంగా చెప్పారు:

> నేను మిమ్మును ప్రేమించిన ప్రకారం మీరొకనినొకడు ప్రేమించ వలెననుటయే నా ఆజ్ఞ, తన స్నేహితులకొరకు తన ప్రాణముపెట్టు వానికంటె ఎక్కువైన ప్రేమగలవాడెవడును లేడు (యోహాను 15:12-13)

మరికొద్ది క్షణములలోనే  తిరిగి ఆయన నాయకులతో ఈ విధంగా చెప్పటం గమనిస్తున్నాం:

> మీరు ఒకనినొకడు ప్రేమింపవలెనని ఈ సంగతులను మీకు ఆజ్ఞాపించు చున్నాను (యోహాను 15:17)

యేసుప్రభువు శిష్యులకొరకు వారి పక్షాన ఈ విధముగా ప్రార్థన చేశాడు:

> నేనికను లోకములో ఉండనుగాని వీరు లోకములో ఉన్నారు. నేను నీయొద్దకు వచ్చుచున్నాను. పరిశుద్ధుడవైన తండ్రీ మనము ఏకమై యున్నలాగున వారును ఏకమైయుండునట్లు నీవు నాకు అనుగ్రహించిన నీ నామమందు వారిని కాపాడుము (యోహాను 17:11).

యేసుప్రభువు ప్రార్థన చేస్తుండగా చివరిలో కొద్దినిమిషముల తర్వాత, ఆయన శిష్యులు, ఆయన ఈ విధంగా ప్రార్థనచేయటం విన్నారు:

> మరియు నీవు నన్ను పంపితివని లోకము నమ్మునట్లు తండ్రి, నాయందు నీవును నీయందు నేనును ఉన్నలాగున, వారును మనయందు ఏక మైయుండవలెనని వారికొరకు మాత్రము నేను ప్రార్థించుటలేదు. వారి వాక్యము వలన నాయందు విశ్వాసముంచువారందరును, మనము ఏకమైయుండులాగున వారును ఏకమై యుండవలెనని నీవునాకు అనుగ్రహించిన మహిమను నేను

వారికి ఇచ్చితిని. వారియందు నేనును నాయందు నీవును ఉండుటవలన వారు సంపూర్ణులుగా చేయబడి యేకముగా ఉన్నందున నీవు నన్ను పంపితివనియు, నీవు నన్ను ప్రేమించినట్లే వారిని కూడ ప్రేమించితివనియు లోకము తెలిసికొనునట్లు నాకు అనుగ్రహించిన మహిమను వారికి ఇచ్చితిని (యోహాను 17:20-23).

ఈలాగ ఒక గంటలోపు వ్యవధిలోనే యేసు ఆరుమారులు తన భవిష్యత్తు నాయకులకు ప్రేమ కలిగియుండుట మరియు ఐక్యతకలిగి యుండుట మరియు ఒకరికి ఒకరు సేవ చేసుకొనుట వీటి ప్రాముఖ్యతను ప్రాధాన్యతను నొక్కి చెప్పారు. వారి ఐక్యత యేసు దృష్టిలో చాలా ముఖ్యమైనది. ఆయనయందు విశ్వాసముంచుటలో వారి ఐక్యత కీలకపాత్ర వహిస్తున్నది.

## మనము ఎంతబాగుగా పనిచేస్తున్నాము?

మన గొఱ్ఱెలను ప్రేమతో ఐక్య పరచాలని ఆశించే సమయములో దురదృష్టవశాత్తు మనము ఇతరుల సంఘమును పడగొట్టి లేక బలహీనపరిచి మన సంఘమును నిర్మించుకుంటాము, బలపరచుకుంటాము.

భిన్నమైన సిద్ధాంతాలను బోధించే సేవకులతో సహవాసముచేయుట మనము నిరాకరిస్తాము. ఈ విషయాన్ని గొప్పగా, గర్వంగా అనేకవిధములుగా ప్రచారము చేసుకుంటాము. “మేము ఇతర సంఘములలో ఉన్న క్రైస్తవులవలె లేము”, అని చెప్పుకుంటాము. (మన అనైక్యత గురించి ఈ ప్రపంచానికి తెలపటంలో సఫలీకృతులయ్యాము, కావున క్రైస్తవులలో అనేక విభేదాలు, విభజనలు ఉన్నాయని అన్యులకందరికీ తెలిసిపోయింది.

క్లుప్తంగా చెప్పాలంటే మనమేమి బోధిస్తామో దానిని మనం పాటించము, మన ఉదాహరణ జీవితము మన ప్రసంగాలకన్నా ఎక్కువ ప్రభావాన్ని విశ్వాసులలో కలిగిస్తుంది. నాయకులలో విభేదాలు ఉండి సాధారణ విశ్వాసులలో ఐక్యత మరియు ప్రేమ వుండాలని కోరుకొనుట ఎంత అవివేకము!

పశ్చాత్తాపము ఒక్కటే ఈ సమస్యకు పరిష్కార మార్గము. అనగా తప్పుడు ఉదాహరణ వారికి చూపినందుకు పశ్చాత్తాపపడాలి. యేసుక్రీస్తు ఆజ్ఞాపించినరీతిగా మన మధ్య ఉన్న అడ్డుగోడలను తొలగించుకొని ఒకరినొకరు ప్రేమగలిగి జీవించాలి.

అనగా వేరువేరు సంఘములకు, సంస్థలకు చెందిన సేవకులతో మనము సహవాసము చేయాలి. అంటే మారుమనస్సుపొందని, తిరిగిజన్మించని వారితో, క్రీస్తుయెడల వినయవిధేయతలు లేనివారితో మరియు వ్యక్తిగతమైన లబ్దికొరకు సేవచేసెడి వారితో సహవాసము చేయుమని నేను చెప్పుటలేదు. వారు గొఱ్ఱెచర్మము తొడుగుకున్న తోడేళ్ళవంటివారు, వారిని ఏవిధంగా గుర్తించాలో యేసు మనకు చెప్పాడు. వారి ఫలముల వలన వారు గుర్తింపబడుతారు.

సేవకులు మరియు పరిచారకులు ప్రభువు ఆజ్ఞలు పాటించే ప్రతి వారు అన్నదమ్ములవలె అక్కచెళ్ళల్ల వలె జీవించాలి. అదే ప్రేమ మన గొఱ్ఱెల ఎదుట ప్రదర్శించాలి.

మనదగ్గరలో ఉన్న సేవకుల యొద్దకు వెళ్లి నేను ప్రేమించ వలసినంతగా ప్రేమించుట లేదు, నన్ను క్షమించు అని చెప్పాలి. ఈ విధంగా చేసిన యెడల మన మధ్య ఉన్న అడ్డుగోడలు పడవేయవచ్చును. ఒకరినొకరు ప్రార్థనలు చేసికొనుచు, వారిని మీ గృహాలకు ఆహ్వానించి వారితో సహవాస విందులో పాల్గొనవచ్చును. ఈ సమయములో మనకున్న సిద్ధాంతాల విభేదముల గురించి చర్చించుకోవచ్చు. నీవు అంగీకరించిన లేకపోయిన ఐక్యత, ప్రేమ, బలపడుతుంది. నా సేవ బలపడింది, జీవితములో అజేయుడుగా నిలిచాను. నేను ఇతర సేవకుల వాక్యము విననప్పుడు వారికి దూరముగా వుండుట వలన ఎన్నో దీవెనలు, చాలా కాలముగా కోల్పోయాను.

మీరు ఇతర సేవకులను మీ సంఘములో వాక్య పరిచర్య చేయుటకు ఆహ్వానించవచ్చు. ఈ విధంగా మనం ప్రేమను ప్రదర్శిస్తున్నాము, మరియు కుటుంబ ఆరాధనలకు కూడ పిలువవచ్చు.

మీ సంఘము పేరు మార్చు కోవచ్చు మరియు మీ గుర్తింపును వదిలివేసుకుని క్రీస్తులో మాత్రమే మనము ఐక్యతగా వుండాలని క్రీస్తు ఒకే సంఘాన్ని నిర్మిస్తున్నాడని ప్రచురించవచ్చును.

ఇదిమీకు హాస్యముగా ఉండవచ్చు కాని దేవునికి ఇష్టము లేనిది ఎందుకుచేయాలి? పరిశుద్ధ లేఖనములలో సంస్థలు లేక ప్రత్యేకమైన సహవాసములు వ్రాయబడలేదు. కొరింథీయులు పరిచారకుల విషయములో విభేదించినప్పుడు పౌలు దానిని తీవ్రంగా ఖండించాడు. విభేదాలు శరీర సంబంధం మరియు ఆత్మ సంబంధం గురించి ఆయన వివరించాడు (1కొరింథీ 3:1-7)

మనలను విడదీసేది ఏదైన సరే దానిని మనం పరిత్యజించాలి. గృహ సంఘాలు వాటికి పేరు పెట్టుకోవటం కాని లేదా ఏదైన పేరుగల సంస్థలో చేరటం గాని మానుకోవాలి. లేఖనాలలో గృహములలో పెట్టుకొనే ప్రార్థనలకు గృహాల పేరుతోనే గుర్తించబడ్డాయి, పట్టణాలలో ఉన్న సంఘాలు పట్టణము పేరుతోనే గుర్తించబడ్డాయి కాని సంఘస్థుల పేరుతో కాదు. వీరందరూ క్రీస్తు శరీరంలో ఒకే సంఘంగా గుర్తించబడ్డారు.

ఒకే రాజు ఒకే రాజ్యము ఉండాలి. ***ఎవరైతే తనను తాను హెచ్చించుకొని తనతో పాటు తన సంఘమునకు గుర్తింపు రావాలని అనుకుంటువుంటాడో అతను దేవుని రాజ్యంలో తన సొంత రాజ్యం నిర్మించుకుంటున్నాడు***. ‘‘నా మహిమను మరి ఎవ్వరికిని నేనిచ్చు వాడను కాను’’(యెషయా 48:11), అని చెప్పే రారాజు ఎదుట నిలబడవలసిందే.

సేవకులు మరి ముఖ్యంగా మాదిరికరమైన జీవితం జీవించాలి ఎందుకంటే ప్రజలు వారిని అనుసరిస్తారు కాబట్టి. వారి మాదిరికరమైన జీవితం వారి బోధను ఎక్కువగా ప్రభావితం చేస్తుంది. పౌలు ఫిలిప్పీలో ఉన్న విశ్వాసులకు ఈలాగు వ్రాస్తున్నాడు:

***‘‘సహోదరులారా, మీరు నన్ను పోలినడుచుకొనుడి మేము***
***మీకు మాదిరియైయున్న ప్రకారము నడుచుకొను వారిని గురి***

**పెట్టి చూడుడి**" (ఫిలిప్పీ 3:17).

## ఏమి బోధించాలి

పౌలువలె శిష్యులను చేసే పరిచారికునికి ఒక లక్ష్యం ఉండాలి. ఆ గురి ఏమనగా "ప్రతి మనుష్యుని క్రీస్తునందు సంపూర్ణునిగా చేసి ఆయన ఎదుట నిలువబెట్టవలెను" (కొలస్స 1:28). కాబట్టి ఇతను కూడా పౌలు వలె "సమస్తమైన జ్ఞానముతో ప్రతి మనుష్యునికి **బుద్ధి** చెప్పుచు, ప్రతి మనుష్యునికి ***బోధించును***" (కొలస్స 1:28). ఇక్కడ గమనించవలసింది పౌలు బోధించింది కేవలం జ్ఞానం పంచుటకు లేక ఆకర్షించుటకు కాదు.

శిష్యులనుగా చేసే పరిచారకులు పౌలుతో ఏకీభవించి ఈ విధంగా చెప్పవచ్చు, "ఉపదేశసారమేదనగా పవిత్ర హృదయమునుండియు మంచి మనస్సాక్షి నుండియు, నిష్కపటమైన విశ్వాసమునుండియు కలుగు ప్రేమయే" (1తిమోతి 1:5). అంటే ఉపదేశకుడు ఆయన సేవచేసే ప్రజలను పరిశుద్ధులుగా, క్రీస్తును పోలిన వారిగా తయారు చేయవలెననే ఉద్దేశ్యంతో క్రీస్తు ఆజ్ఞలన్నియు పాటించమని బోధించుచు మరియు సత్యమును బోధించుచు వినువారికి ఈ విధంగా సలహా ఇస్తుంటాడు, "అందరితో సమాధానమును పరిశుద్ధతయు కలిగి యుండుటకు ప్రయత్నించుడి, పరిశుద్ధత లేకుండ ఎవడును ప్రభువును చూడడు" (హెబ్రీ 12:14).

పరిచారకుడికి యేసు తన శిష్యులతో తాను చెప్పిన ఆజ్ఞలన్నిటిలో ఏది విడిచిపెట్టక ***అన్నిటిని*** పాటించవలెను అని వారి శిష్యులకు చెప్పమన్న సంగతి అతనికి తెలుసు (మత్తయి 28:19-20). అతడు క్రీస్తు ఆదేశించిన వాటిని బోధించుటకు నిర్లక్ష్యం చేయకూడదన్న ఉద్దేశ్యంతో సువార్తలను మరియు పత్రికలను క్రమముగా వచనం తరువాయి వచనం చెబుతూ క్షుణ్ణంగా బోధిస్తాడు. ఈ రకమైన క్షుణ్ణమైన బోధన అతని బోధనా విధానాన్ని సరితూగునట్లుగా చేస్తుంది. మనం కేవలం ఏవైన కొన్ని అంశములను గురించిన సందేశములను మాత్రమే బోధిస్తున్నప్పుడు ప్రజాధారణ పొందిన అంశముల మీదే దృష్టినిలుపుతాం, ప్రజాధారణ పొందని అంశములను నిర్లక్ష్యం చేస్తాం. వచనం ప్రకారం బోధించే బోధకుడు దేవుని ప్రేమను మాత్రమే బోధించడు, దానితో పాటు ఆయన క్రమశిక్షణను మరియు ఉగ్రతను గురించి కూడా బోధిస్తాడు. అతను కేవలం క్రైస్తవుడిగా ఉండుటలో కలుగు ఆశీర్వాదాలను మాత్రమే బోధించడు, దాంతోపాటు క్రైస్తవుడిగ మన కున్న బాధ్యతల గురించి కూడా బోధిస్తాడు. అతడు ప్రాథమికమైన దానిని స్వల్పముగా చూస్తాడు, ప్రాధాన్యతలేని దానిని ప్రాముఖ్యంగా పరిగణిస్తాడు (పరిశయ్యులలోని ఈ తప్పును యేసు చూపిస్తున్నాడు, మత్తయి 23:23-24).

## వివరంగా బోధించుటను గూర్చిన భయాన్ని జయించటం

అనేకమంది కాపరులు లేఖనములలో వారికి తెలియనిది చాలా ఉన్నది, కనుక ప్రతి వచనము బోధించుటకు భయపడుతారు, మరియు వారికి లేఖనముల మీద అవగాహన లేదన్న విషయం సంఘానికి తెలియడం ఇష్టం వుండదు. ఇది వారి గర్వాన్ని తెలుపోతోంది.

లేఖనములలో ఉన్న ప్రతి విషయాన్ని సంపూర్ణంగా అర్థం చేసుకోవటం ఏవరి తరమూ కాదు. పేతురు సహితం పౌలు బోధలు అర్థం చేసుకొనుట కష్టము అని చెప్పాడు (2 పేతురు 3:16).

బోధకుడు బోధచేసేటప్పుడు వచనం వచనం చదివి విశ్లేషించేటప్పుడు కొన్ని వచనాల అర్థం అతనికి తెలియకపోవచ్చు. అప్పుడు తనకి అర్థం కాలేదనే విషయాన్ని నిస్సంకోచంగా తెలియజేసి దానిని వదలి వేరొక విషయాన్ని గురించి ప్రస్థావన చేయవచ్చు. ఆ అర్థం కాని విషయాన్ని తనకు అర్థమయ్యేలాగున అనుగ్రహించమని పరిశుద్ధాత్మను ప్రార్థించమని సంఘాన్ని కోరవచ్చు. దీనిని బట్టి బోధకుడు నిగర్వి అనే విషయం సంఘానికి ఒక నిదర్శనంగా పని చేస్తుంది.

బోధకుడు, సంఘ పెద్ద, ఇంటి పెద్ద స్థానాలలో ఉండే వారికి చిన్న చిన్న జన సమూహములకు బోధించె అవకాశం ఉంటుంది. ఇలాంటప్పుడు ప్రశ్నోత్తరాలు అడిగే అవకాశం ఉంటుంది. వారు ప్రబోధించే పరిశుద్ధ గ్రంథంలోని వచనముల అంతరార్థం అర్థమయ్యేలాగున పరిశుద్ధాత్మ వారికి తోడ్పడును. దీని వలన అందరూ సంపూర్ణజ్ఞానం పొందె అవకాశం ఉంటుంది.

క్రీస్తు ఆజ్ఞలను గూర్చి బోధించేటప్పుడు మత్తయి 5-7లో క్రీస్తు చాలా ఆజ్ఞలను ఇవ్వడం జరిగింది. తనను అనుసరించే యూదులకు మోషే ద్వారా ఇవ్వబడిన ఆజ్ఞల గురించి సరి అయిన అవగాహన కలిగేలాగున చేసిన విషయం మనం తెలుసుకొనవచ్చు. ఈ పుస్తకం తరువాయి భాగంలో క్రీస్తు కొండపై ఇచ్చిన సందేశం వచనం ఎలా బోధించవచ్చునో చూపిస్తాను.

## ప్రసంగం సిద్ధం చేసుకొనుట

ఎవరైన పాస్టరు కాని, సంఘ పెద్ద గాని ప్రసంగంలోని విషయాలను సిద్ధం చేసుకోవటం అనే విషయం నూతన నిబంధనలో ఎక్కడా లేదు. ఆధునిక కాలంలో ఆధునిక పద్ధతులు అవలంభించె బోధకులు ప్రసంగంలో చెప్పాలనుకొనే విషయాలను ముందుగా వ్రాసుకొని సిద్ధం చేసుకోవటం గమనిస్తుంటాము. యేసు ప్రభువు తన ప్రసంగానికి ముందు ఈ విధంగా సిద్ధం చేసుకోవటం మనం ఊహించలేము. ఆ కాలంలో దేవాలయములో బోధకులు చేసే ప్రసంగం అప్పటికప్పుడు చెప్పేదిగాను, సంఘస్థులతో కలసి మెలసి సమాలోచితంగా ఉండేది. ఈ విధానం యూదులు అవలంభించే శైలి, గ్రీకులు, రోమన్లు వారి సాంప్రదాయపరంగా ప్రసంగించే శైలిలో వినేవారికి ప్రశ్నించే అవకాశం, అభిప్రాయం పంచుకునే అవకాశం ఉండేది కాదు. కాలానుగుణంగా క్రైస్తవ మతం సంస్థీకరణ జరిగిన తరువాత ఈ శైలిని అవలంభించటం పరిపాటి అయినది. క్రీస్తు తన శిష్యులకు ప్రతివాదం చేయవద్దు, పరిశుద్ధాత్మ మీకు ఏమి చెప్పాలో అది దయచేయునని నిరాక్షేపణీయమైన వాగ్మలము సమకూర్చునని చెప్పినచో, ఈనాటి బోధకులకు కూడ ప్రసంగించే శక్తి దేవుడే సమకూర్చుతాడని నమ్మవచ్చును!

అనగా ప్రసంగానికి ముందు సేవకులు సిద్ధపడవద్దని చెప్పటం లేదు. పౌలు తిమోతికి ఈ విధంగా ఉపదేశించాడు:

> దేవునియెదుట యోగ్యునిగాను, సిగ్గుపడ నక్కరలేని పనివానిగాను,
> సత్యవాక్యమును సరిగా ఉపదేశించువానిగాను నిన్ను నీవే దేవునికి

కనపరచుకొనుటకు జాగ్రత్తపడుము (2తిమోతి 2:15).

పౌలు చెప్పిన ప్రకారం చేసే సేవకులు "క్రీస్తు వాక్యము మీలో సమృద్ధిగా నివసింపనియ్యుడి" (కొలస్స 3:16) దేవుని వాక్యంతో నిండిన వారై వారిలో నుండి "పొంగి పొర్లే" దేవుని వాక్యమును బోధించగలరు. కాబట్టి ప్రియమైన బోధకుడా! బైబిలు నందు నిన్ను నీవు నిమగ్నం చేసికొనుట ముఖ్యం. నీవు చెప్పదలచిన విషయం గూర్చి జ్ఞానం కలిగిన వాడవైయుండి, అంశమును మనస్సుతో బోధించుటకు సిద్ధపడితే అది సఫలీకృత మవుతుంది. నీవు చెప్పబోయే అంశం మీద పూర్తి అవగాహన మరియు ఆశక్తి కలిగి ఉన్నచో ఆ సత్యాలను వెల్లడి చేయటానికి నీవు కొద్దిగా సిద్ధపడితే సరిపోతుంది. నీవు వచనం వెంబడి వచనం చదివి బోధించుచున్నప్పుడు ఆ వచనాల సారాంశమే నీవు చేయదలచిన బోధ యొక్క మూలాంశం అవుతుంది. నీవు బోధించాలనుకున్న వచనాల గురించి ప్రార్థించుచు దాని సారాంశమును గూర్చి ధ్యానించుచు నీవు బోధకు ముందు సిద్ధపడవచ్చు. గృహమునందు ప్రార్థన కూటం అయితే వారికిచ్చు ప్రసంగము గూర్చి సిద్ధపడవలసిన అవసరం తక్కువ. ఎందుకంటే ప్రశ్నోత్తరాలు ద్వారానే నీ బోధ సజావుగా సాగుతుంది.

ఏ బోధకుడైతే దేవుని యందు విశ్వాసముంచి తాను బోధించు విషయంలో దేవుని సహాయం వేడుకుంటాడో అతను తన కార్యంలో దేవుని అనుగ్రహం తప్పక పొందుతాడు. కాబట్టి నీవు నీపై ఆధారపడి సిద్ధపడుట కంటే దైవానుగ్రహంపై ఆధారపడుట మేలు. క్రమేణా ఆత్మ విశ్వాసం కలిగిన కొద్దీ నీపై నీకు నమ్మకం కలిగిన కొద్దీ ఉపన్యాసపు నోట్సు సిద్ధపరచుకొనుట తగ్గించవచ్చును. నీవు చెప్పదలచిన విషయం యొక్క సారాంశమును గుర్తించుకొనిన సరిపోతుంది.

ఇతరుల ముందు మాట్లాడుటకు బిడియపడు వాడు తను చెప్పబోయే విషయాల గురించి ముందుగానే సిద్ధపడుట పరిపాటి. ఎందుకంటే వారి ముందు ఏదైనా పొరపాటు చేస్తానేమో అనే భయం అతన్ని ముందుగానే సిద్ధపడేటట్లు చేస్తుంది. ఈ సందర్భంలో ఒక విషయాన్ని గమనించాలి. ఈ భద్రతలేని భావం తన అహంకారముతో ముడిపడియున్నది. ఆ అహంకారాన్ని వీడి ప్రజల దృష్టిలో కంటే దేవుని దృష్టిలో చేయుచున్న దాని గూర్చి గమనింపుగా ఉంటే మంచిది. ముందుగా సిద్దపడి ఇచ్చే ప్రసంగం కంటే కూడా ఆత్మానుభూతితో పరిశుద్ధాత్మ ప్రేరణతో ఇచ్చే ప్రసంగం వినే వారి హృదయాలను హత్తుకొంటుంది. మనం రోజు ఇతరులతో మాట్లాడే రీతిని ముందుగా సిద్ధ పరచుకొంటే ఎంత అసహజంగాను కృత్రిమంగాను ఉంటుందో ఆలోచించండి. ఆ సంభాషణ నిస్తేజంగా తయారవుతుంది! ముందుగా సిద్దపరచుకున్న ఉపన్యాసము కన్నా అప్పటి కప్పుడు చెప్పే ప్రసంగ శైలి చాలా సహజంగా ఉంటుంది. బోధించటం అంటే నటించటం కాదు. ఇది సత్యాన్ని బోధిస్తుంది. సిద్ధంచేసిన సంభాషణ వినగానే మనకు తెలిసిపోతుంది, అప్పుడు మనం అసంకల్పితంగా వినడం మానివేస్తాం.

## నాలుగు ఉద్దేశ్యాలు

1. కొంతమంది దైవసేవకులు చిలకల వంటివారు. ఇతరులు వ్రాసిన పుస్తకములోని

ప్రసంగాలను సేకరించి చెబుతారు. వ్యక్తిగతంగా పరిశుద్ధాత్మ ఇచ్చే దీవెనకరమైన బోధను పోగొట్టు కుంటున్నారు మరియు వారు ఇతరుల ప్రసంగాలను అనుకరించటం వలన అందులోని తప్పులను వీరు కూడా చెప్పే అవకాశం ఉంది.

2. చాలా మంది పాస్టరులు ఇతర ప్రసంగీకుల సాంప్రదాయమైన బోధనా శైలిని అనుకరిస్తారు. ఉదాహరణకు కొంతమంది అనుకుంటూ ఉంటారు ప్రసంగాలు వేగంగా గట్టిగా అరిచి చెప్పినప్పుడు మాత్రమే అభిషేకం వస్తుందని. సంఘస్థులు ఆవిధంగా ఆద్యంతం గట్టిగా అరచి చెప్పే ప్రసంగాలకే అలవాటు పడ్డారు. వాస్తవమేమంటే ప్రజలు ఒకే విధమైన విసుగు గొలిపే ప్రసంగాలను వింటున్నప్పుడు వారు ఈ అనవసరపు అరుపులకు అలవాటు పడ్డారు. ఎప్పుడూ వినే స్వరము కాకుండా భిన్న స్వరమైనచో అనగా వేరొక ప్రసంగీకుడు మాట్లాడినచో ఆ ప్రసంగం ప్రజలను ఆకట్టుకుంటుంది. ఇంకా చెప్పాలంటే ప్రసంగం ఉత్సాహభరితంగా ఉంటుంది కనుక అది సహజంగానే పెద్ద స్వరముతో చెప్పవలసి వస్తుంది, అదే బోధన విషయానికి వచ్చేసరికి అది పరస్పర సంభాషణలతో కూడివుంటుంది, ఎందుకంటే బోధకుడు ప్రజలకు నేర్పిస్తుంటాడు కనుక.

3. కొన్ని వందల చర్చి ఆరాధనల్లో పాల్గొంటూ అక్కడ ప్రసంగాలు వినే వారిని గమనిస్తూవచ్చాను. చాలామంది ప్రసంగీకులు, బోధకులు, తమ ప్రసంగాల పట్ల ప్రజలు విసుగు చెందుతున్న లేక వినకపోతున్నా ఏమీ పట్టించుకోక పోవటం చూస్తే నాకు చాలా ఆశ్చర్యమేస్తుంది. పాస్టరుగారు, ప్రజలు మీ పట్ల విసుగ్గా చూస్తుంటే మీ ప్రసంగం వారికి రుచించలేదన్న విషయం గ్రహించండి! మీరు ప్రసంగం చేస్తున్నప్పుడు ప్రజలు మీ వైపు చూడకపోతే వారు మీ ప్రసంగాన్ని వినటం లేదని అర్థం. వారు వినకపోవటం వలన వారికి కాస్తకూడా ప్రయోజనకరంగా ఉండదు. ఒకవేళ దేవుని పట్ల ఆశక్తి ఉన్న ప్రజలు, మీ ప్రసంగాల పట్ల విసుగు చెందటమో లేక వినకపోవటమో చేస్తుంటే మీరు మీ ప్రసంగాల తీరును ఆకట్టుకొనేల మార్చుకోవలసి ఉంటుంది. మీ ప్రసంగంలో ఎక్కువగా ఉదాహరణలను మరియు సంబంధిత కథలను జోడించి చెప్పాలి. ఉపమానాలను కూడా చెబుతూ చాలా సులభంగా అర్థమయ్యే రీతిలో చెప్పాలి. నీ హృదయలోతుల్లో నుండి వాక్యాన్ని బోధించాలి. మీరు బోధించే విషయంలో నమ్మకంగావుంటూ, ఉపన్యాస తీరును బట్టి మీ స్వరములో మార్పులు తీసుకొని వస్తూ సాధ్యమైనంత వరకు శ్రోతలందరినీ కలయ జూస్తు చెప్పాలి. అప్పుడప్పుడు ముఖకవళికలు ప్రసంగానికి అనుగుణంగా మారుస్తూ మరియు చేతులతో అభినయిస్తూ ఒకే చోట నిల్చోక అటు ఇటు కదులూతూ ఉత్సాహంగా చెప్పాలి. సాధ్యమైనంత వరకు ఎక్కువ సేపు మాట్లాడకండి. ఒకవేళ అది చిన్న సంఘమైనచో ఆయా సమయాల్లో ప్రజలు ప్రశ్నలు వేయటానికి అనుమతించండి.

4. ప్రతి ప్రసంగంలో మూడు విషయాలు ఉండి తీరవలసిందే అన్న అభిప్రాయం కేవలం మానవకల్పితం. మనకున్న లక్ష్యం ఏమిటంటే శిష్యులను చేయటం అంతేకాని ఆధునిక ఉపన్యాస సూత్రాలను అవలంభించటం కాదు. యేసు "నా గొఱ్ఱెలను కాయుము" అన్నాడు

అంతే కాని "నా గొఱ్ఱెలను సంతృప్తి పరచుము" అని చెప్పలేదు.

## ఎవరికి బోధించాలి

యేసును మార్గదర్శకంగా తీసుకొని శిష్యులను చేసే సేవకుడు తాను ఎవరికి బోధిస్తున్నాడో ఆ విషయంలో కాస్త విచక్షణ చూపటం మంచిది. ఇది మీకు ఆశ్చర్యం కలిగించవచ్చు. కాని ఇది నిజం. క్రీస్తు గుంపులను ఉద్దేశించి ప్రసంగించినప్పుడు ఎక్కువగా ఉపమానాల ద్వార బోధించటం గమనిస్తాం. ఇలా చేయటంలో ఆయన ఉద్దేశ్యపూర్వకంగానే చేసేవారు. అక్కడ గుమికూడిన వారందరికి ఈ ఉపమానాలు అర్థము చేసుకోవాలని ఆయన కోరటంలేదు. ఈ విషయము బైబిలులో స్పష్టంగా ఉంది:

> తరువాత శిష్యులు వచ్చి, "నీవు ఉపమానరీతిగా ఎందుకు వారితో మాటలాడుచున్నవని ఆయనను అడుగగా, ఆయన వారితో ఇట్లనెను, "పరలోక రాజ్య మర్మములు ఎరుగుట మీకు అనుగ్రహింపబడియున్నది గాని వారికి అనుగ్రహింపబడలేదు. కలిగిన వానికే యియ్యబడును, వానికి సమృద్ధి కలుగును; లేనివానికి కలిగినదియు వానియొద్దనుండి తీసి వేయబడును. మరియు వారు చూచుచుండియు చూడరు, వినుచుండియు వినకయు గ్రహింపకయు నున్నారు. ఇందు నిమిత్తము నేను ఉపమానరీతిగా వారికి బోధించుచున్నాను (మత్తయి 13:10-13).

ఎవరైతే మనస్థాపం చెంది యేసు ననుసరించుటకు నిర్ణయించుకున్నారో వారికి మాత్రమే ఈ ఉపమానాలు అర్థమయ్యే భాగ్యము కలిగింది. ఎవరైతే పశ్చాత్తాపం చెందరో వారి జీవితంలో దేవుని చిత్తాన్ని అనుమతించరో వారిని దేవుడు కూడా స్వీకరించడు. దేవుడు అహంకారులను ఎదిరించి దీనులకు కృప అనుగ్రహించును (1పేతురు 5:5).

అదేవిధంగా యేసు తన శిష్యులతో ఈ విధంగా చెప్పెను: "పరిశుద్ధమైనది కుక్కలకు పెట్టకుడి, మీ ముత్యములను పందుల యెదుట వేయకుడి, వేసినయెడల అవి యొకవేళ వాటిని కాళ్ళతో త్రొక్కి మీమీద పడి మిమ్మును చీల్చివేయును" (మత్తయి 7:6). ఈ మాటలు యేసు ఉపమాన రీతిగా చెప్పెను. దాని అర్థం విలువ తెలియని వారికి, విలువ గలవి ఇవ్వవద్దు అని అర్థం. ముత్యముల యొక్క విలువ పందుల కేమితెలుసు. అలాగే ఆధ్యాత్మికమైన విషయాల గురించి పందుల వంటి మూర్ఖులకేమి తెలుస్తుంది. వారు దేవుని వాక్యము వింటున్నామన్న విషయం నమ్మితేనే పూర్తి శ్రద్ధతో విని దానికి విధేయుడయ్యే అవకాశం ఉంది.

మీరు అలాంటి వారిని గుర్తించగలరా, గుర్తించాలంటే అలాంటి వారి ముందు ముత్యం వంటి ఒక నీతి వాక్యం ఉంచండి. అది అతను గమనించక పోయినట్లయితే అతను ఆధ్యాత్మిక విషయాలు గ్రహించుటలో మూర్ఖుడని గమనించాలి. అలాకాక అతను వెంటనే వినయ విధేయతలు కనపరచిట్లయితే అతను మూర్ఖుడు కాదని గ్రహించాలి.

దురదృష్టకరమైన విషయమేమంటే చాలామంది బోధకులు యేసు చేయవద్దని

చెప్పిన దానిని చేస్తూ, పందుల వంటి మూర్ఖుల ముందు ముత్యాలను వెదజల్లుతున్నారు. వారికి దేవుని వాక్యం చెప్పుటకు ప్రయత్నించుచు **దేవుడిచ్చిన సమయం వృధా చేయుచున్నారు.** క్రీస్తు ఆదేశించినట్లుగా వారు కాలి ధూళిని అక్కడ దులిపి ముందుకు సాగాలి.

## గొఱ్ఱెలు, మేకలు మరియు పందులు

రక్షణ పొందాలనే కోరిక లేని వారిని మార్చుటకు మారు మనస్సు పొందునట్లు చేయుట అసంభవం. చాలా సంఘాల్లో ఇలాంటి వారు ఉన్నారు. వీరు కేవలం ఆచారప్రాయమైన క్రైస్తవులు. వీరిలో చాలా మంది క్రీస్తును, క్రైస్తవత్వాన్ని ఒప్పుకున్నాము కాబట్టి మేము పునర్జన్మ పొందామని అనుకుంటారు. వీరు పందులు మేకలవంటివారు. గొఱ్ఱెల వంటి వారు కారు. అయినా చాలా మంది బోధకులు వారి సంఘములో ఎక్కువ శాతం పందుల, మేకల వంటి వారినే సంతోష పరచాలని ప్రయత్నిస్తూ నిజమైన గొఱ్ఱెల వంటి వారిని, ఆత్మీయ అవసరతలకు అర్హులైన వారిని అశ్రద్ధ చేస్తున్నారు. ఓ బోధకుడా యేసు నిన్ను తన గొఱ్ఱెలను మేపమని చెప్పియున్నాడు, పందులను కాదు (యోహాను 21:17)!

అయితే వీరిని గుర్తించటం ఎలా? వీరు గుడికి ముందు వస్తారు, అందరి కంటే ఆఖరున వెళ్తారు. వీరు సత్యమును తెలుసుకోవాలనే ఆకలితో ఉంటారు. ఎందుకంటే క్రీస్తు వారి ప్రభువు. క్రీస్తుని మెప్పించాలని వారి ఆకాంక్ష. వీరు గుడికి ఆదివారాలు మాత్రమే కాకుండా ఎప్పుడు జరిగిన హాజరవుతు ఉంటారు. వీరు చిన్న చిన్న గుంపులుగా చేరి ఉత్సాహంగా ఒకరి నొకరు దేవుని గురించి ప్రశ్నించుకుంటారు. దైవసేవ చేయుటకు అవకాశం కొరకు ఎదురు చూస్తుంటారు.

బోధకుడు తన సమయంలో ఎక్కువ శాతం ఇటువంటి వారికి కేటాయిస్తే చాలు. ఎందుకంటే వీరు క్రీస్తుకు శిష్యుల వంటివారు. మిగతా వారికి వారు తట్టుకోగలిగినంత వరకు దైవ వాక్యం బోధించవలెను. మీరు సత్య సువార్తను ప్రకటించినచో వారు దానిని విని తట్టుకోలేరు. వారు చర్చినైనా వదిలి వెళ్లిపోతారు లేదా మిమ్మల్ని ఆ స్థానంలో నుండి ప్రక్కకు తొలగించుటకు ప్రయత్నిస్తారు. నిన్ను నీ స్థానం నుండి తొలగించుట జరిగితే కాళ్ళకు ఉన్న దుమ్మును దులుపుకొని ముందుకు సాగిపోవటం మంచిది. (ఇటువంటి పరిస్థితి గృహ సంఘములో జరగదు మరిముఖ్యంగా నీ గృహములో కూడుకున్నచో జరగదు).

సువార్తికులు క్రీస్తును స్వీకరించుటకు ఇష్టపడని వారికి పదే పదే దైవ వాక్యము బోధించటం బాధ్యతగా భావించనక్కరలేదు. అందుకాయన, మృతులు తమ మృతులను పాతిపెట్టుకొననిమ్ము అని చెప్పెను (లూకా 9:60). నీవు రాజులకు రాజైన యేసు క్రీస్తు నుండి శుభసందేశం తీసుకొని వచ్చే దూతవు! దేవుని రాజ్యంలో నీ స్థానం చాలా గొప్పది. నీ బాధ్యత గొప్పది. మీరు బోధించునప్పుడు అందరూ ఒకసారి వింటే చాలు. రెండు సార్లు చెప్పనవసరం లేదు.

నీవు యేసు క్రీస్తు శిష్యులను తయారు చేసే బోధకుడివైతే నీవు ఎవరినైతే శిష్యులుగా

చేయాలను కుంటావో వారిని ఎన్నుకోవటంలో శ్రద్ధ వహించాలి. యేసు క్రీస్తును ఒప్పుకొని విధేయులై యుండుట ఇష్టం లేని వారికి బోధించి కాలం వృధా చేయవద్దు. పౌలు ఈ విధంగా తిమోతికి వ్రాసెను (2తిమోతి 2:2).

> నీవు అనేక సాక్షులయెదుట నావలన వినిన సంగతులను ఇతరులకును, బోధించుటకు సామర్థ్యముగల **నమ్మకమైన** మనుష్యులకు అప్పగింపుము (2తిమోతి 2:2)

## అనుకున్నది సాధించుట

యేసు పరిచర్యలో ఎన్నడూ జరగనిది ఇప్పుడు ఈ ఆధునిక సంఘాలలో జరుగుతున్నది. ఒకసారి మనం ఇలా ఊహించుకుందాం, యేసు ప్రభువు పునరుత్థానమైన తరువాత భూలోకంలోనే ఉండి ఆధునిక క్రైస్తవ సంస్థను స్థాపించి 30 సంవత్సరాల పాటు ఇప్పుడు జరుగుచున్న రీతిలో ప్రతి ఆదివారం అదే సంఘస్థులకు ప్రసంగాలు ఇస్తున్నారనుకుందాం. అందులో పేతురు, యాకోబు, యోహాను దాదాపు 20 సంవత్సరాలు ఆయన ముందు కూర్చుని ఆయన ప్రసంగాలు వింటూ వుంటారు అనుకుందాం. ఒకరికి ఒకరు ఈ విధంగా చెప్పుకుంటూ ఉండవచ్చు, "ఇదే ప్రసంగం మనం పది సార్లు విని ఉంటాము కాదా."

ఇలాంటి సన్నివేశం ఎంత అసహజంగాను, కృత్రిమముగాను ఉంటుందో ఒకసారి ఆలోచించండి ఎందుకంటే క్రీస్తు ఎప్పుడు కూడా తనకు గాని లేదా తన శిష్యులకు గాని ఇలాంటి పరిస్థితి రానివ్వలేదన్న విషయం మనకందరికీ తెలుసు. ఆయన కొంతమందిని తన శిష్యులుగా ఒక నిర్దిష్ట సమయములో ఒక నిర్దిష్టమైన విధానములో చేసెను. 3 సంవత్సరముల కాల వ్యవధిలో ఆయన పేతురు , యాకోబు, యోహాను మరియు తక్కిన వారిని తన శిష్యులను తయారు చేసెను. ఆయన ప్రతి ఆదివారం ఒక గుడిలో వారికి ప్రసంగించలేదు. ఆయన తను జీవించు విధానమును చూపుచు వారి ప్రశ్నలకు జవాబు లిచ్చుచు, దేవుని సేవకు వారికి అవకాశమిచ్చి, ఆ విధంగా ఆయన తన పని ముగించుకొని ముందుకు సాగిపోయెను.

***కాబట్టి యేసు ఎన్నడు చేసి ఉండని పనిని మనం ఇప్పుడు ఎందుకు చేస్తున్నాం?*** దైవేచ్ఛ నెరవేర్చుట కొరకు అదే జనానికి దశాబ్దాలుగా ప్రసంగాలు ఇస్తూపోతే పని ఎప్పుడు పూర్తి చేయగలం? మన శిష్యులుగా ఉన్న వారు కొన్ని సంవత్సరాల తరువాత వేరొకరిని శిష్యులనుగా చేయుటకు ఎందుకు సిద్ధంగా లేరు?

ఇలా చెప్పటంలో నా ఉద్దేశ్యమేమిటంటే, మనం మన పని సక్రమంగా చేస్తున్నట్లయితే మన శిష్యులు, ఇక మన శిక్షణ అవసరం లేనంతగా పరిపక్వం చెందుతారు. వారు ఇతరులను శిష్యులుగా చేయునట్లుగా శిక్షణ ఇవ్వాలి. దేవుడు మన ముందుంచిన గమ్యాన్ని చేరుకోవాలి. క్రీస్తు మనం దాన్ని ఏవిధంగా చేరుకోవాలో చేసి చూపించెను. క్రమేణా పెరుగుతున్న గృహ సంఘంలో క్రీస్తు గురించి బోధించుచు వారిని శిష్యులుగా మరియు సంఘ నాయకులుగా మార్చవలసిన అవసరం ఎప్పుడూ ఉంటుంది. ఒకే బోధకుడు ఒకే సంఘానికి దశాబ్దాలుగా

బోధించటం అంత ఆరోగ్యకరం కాదు.

## సరియైన ఉద్దేశ్యం

క్రీస్తు శిష్యులుగా మార్చే క్రమములో బోధన సరియైన రీతిలో ఉండాలంటే అన్నింటి కంటే ముఖ్యమైనది సరియైన ఉద్దేశ్యం కలిగి ఉండటం. తప్పుడు ఉద్దేశ్యాలతో క్రీస్తు పరిచర్యలో చేరువారు తప్పుడు పనులు చేయుదురు. ఈ కారణంగానే నేడు సంఘాలలో చాలా మేరకు తప్పుడు, అసంపూర్ణమైన బోధన జరుగుతోంది. సేవకుడు ఇతరుల మెప్పు పొందడం, ఇతరుల దృష్టిలో ఘనత సాధించడం, ధనార్జన అతని ఉద్దేశ్యాలైతే దేవుని దృష్టిలో తప్పనిసరిగా జారిపోతాడు. ఇంకా దయనీయమైన విషయమేమంటే అతను అనుకున్నట్లు ప్రజాదరణ పొందుతూ, ధనం సంపాదిస్తూ, ఇతరుల దృష్టిలో ఘనత సంపాదిస్తాడు, కాని ఒక రోజు తన తప్పుడు ఉద్దేశ్యాలు క్రీస్తు న్యాయస్థానం ముందు తప్పక బహిర్గతమవుతాయి, మరియు తన పనికి అతడు బహుమానం పొందడు. ***ఒకవేళ*** అతను దేవుని రాజ్యంలోకి ప్రవేశిస్తే,[28] అక్కడ ఉన్న వారందరూ తన గురించి సత్యమెరిగి ఉంటారు. అతడు పొందవలసిన బహుమానం పొందక, తన కడపటి స్థానం తెలియజేస్తుంది. దేవుని రాజ్యంలో వివిధ స్థానములు ఉన్నాయన్న విషయంలో సందేహం లేదు. యేసు ఈ విధంగా హెచ్చరిస్తున్నాడు:

> కాబట్టి ఈ యాజ్ఞలో మిగుల అల్పమైన యొకదానినైనను మీరి, మనుష్యులకు ఆలాగున చేయ బోధించువాడెవడో, వాడు పరలోక రాజ్యములో మిగుల అల్పుడనబడును; అయితే వాటిని గైకొని బోధించువాడెవడో వాడు పరలోక రాజ్యములో గొప్పవాడనబడును (మత్తయి 5:19).

ఏ పరిచారకులైతే క్రీస్తు ఆజ్ఞలకు విధేయులై ఉంటారో క్రీస్తు ఆజ్ఞలను బోధిస్తారో వారు ఈ భూమి మీద ఉన్నంత కాలం ఎన్నో శ్రమలు పడతారు. నాయందు వినయం కలిగిన వారు ఎన్నో శ్రమలకు గురవతారని యేసు వాగ్దానం చేసియున్నారు (మత్తయి 5:10-12, యోహాను 16:3). ఈ ప్రపంచంలో వారు ధనం, ఘనత, ప్రజాధరణ పొందటం అసాధ్యం కాని, వారు దేవుని బహుమతి మరియు ప్రశంసలందుకొందురు. మీరు వీటిలో ఏవి కోరుకుంటారు? ఈ విషయంగా పౌలు వ్రాస్తున్నాడు:

> అపొల్లో ఎవడు? పౌలెవడు? పరిచారకులే గదా. ఒక్కొక్కరికి ప్రభు వనుగ్రహించిన ప్రకారము వారి ద్వారా మీరు విశ్వసించితిరి. నేను నాటితిని, అపొల్లో నీళ్లు పోసెను, వృద్ధి కలుగజేసినవాడు దేవుడే. కాబట్టి వృద్ధి కలుగజేయు దేవునిలోనే గాని, నాటువానిలోనైనను నీళ్లుపోయు వాని లోనైనను ఏమియులేదు. నాటువాడును

[28] "ఒకవేళ"అని ఎందుకంటున్నానంటే గొఱ్ఱతోళ్లు కప్పుకున్న తోడేళ్ల స్వభావము కలిగిన సేవకులు స్వార్థపూరిత ఉద్దేశాలు కలిగిన వారు. అటువంటి వారు నరకమునకు పంపబడుదురు. సత్యవంతులైన బోధకులకు వీరికి తేడా ఏమిటంటే తప్పుడు ఉద్దేశాలతో ఉన్నవారు తప్పుచేసే స్థాయినిబట్టి ఉంటుంది.

నీళ్లుపోయువాడును ఒక్కటే. ప్రతి వాడు తాను చేసిన కష్టముకొలది జీతము పుచ్చుకొనును. మేము దేవుని జతపనివారమై యున్నాము; మీరు దేవుని వ్యవసాయమును దేవుని గృహమునై యున్నారు. దేవుడు నాకనుగ్రహించిన కృపచొప్పున నేను నేర్పరియైన శిల్పకారునివలె పునాది వేసితిని, మరియొకడు దాని మీద కట్టుచున్నాడు; ప్రతివాడు దానిమీద ఏలాగు కట్టుచున్నాడో జాగ్రత్తగా చూచుకొనవలెను. వేయబడినది తప్ప, మరియొక పునాది ఎవడును వేయనేరడు; ఈ పునాది యేసు క్రీస్తే. ఎవడైనను ఈ పునాది మీద బంగారము, వెండి, వెలగల రాళ్లు, కఱ్ఱ, గడ్డి, కొయ్యకాలు మొదలైనవాటితో కట్టినయెడల, వాని వాని పని కనబడును. ఆ దినము దానిని తేటపరచును, అది అగ్నిచేత బయలుపరచబడును. మరియు వాని వాని పని యెట్టిదో దానిని అగ్నియే పరీక్షించును. పునాది మీద ఒకడు కట్టిన పని నిలిచినయెడల వాడు జీతము పుచ్చుకొనును. ఒకని పని కాల్చివేయబడిన యెడల వానికి నష్టము కలుగును; అతడు తనమట్టుకు రక్షింపబడును, గాని అగ్నిలో నుండి తప్పించుకొన్నట్టు రక్షింపబడును (1కొరింథీ; 3:5-15).

పౌలు తనను తాను పునాది వేయువాడిగా పోలిక చెప్పియున్నాడు. పౌలు నిర్మించిన దేవాలయ పునాదిపై అపోలస్, దైవబోధకుడు దానిపై తన బోధతో కట్టడము నిర్మించినట్లు పోలిక చెప్పెను.

వీరిద్దరు నెరవేర్చిన దైవకార్యమును జాగ్రత్తగ గమనించండి. వారు కార్యం ఎంత చేశారు అనేదాని కంటే, ఎంత నాణ్యతతో చేశారన్న దానిపై ఆధారపడియున్నది (1కొరింథీ 3:13).

వారిద్దరు చేసిన కార్యమును మనం అలంకార రూపంలో చెప్పాలంటే వారు ఆరు రకాల పదార్థాలను సంఘం కట్టటానికి ఉపయోగించారు. వాటిలో మూడు అగ్నికి ఆహుతి కానివి, విలువ గలవి. మిగతా మూడు విలువ తక్కువ గలవి, మరియు అగ్నికి ఆహుతి అయిపోయే పదార్థాలు. ఒకానొకరోజు వారి కట్టడాలు దేవుని అగ్ని పరీక్షకు గురైనప్పుడు చెక్క, గడ్డి, నార వంటి విలువ లేని గుణం బహిర్గత మవుతుంది. అలా కాక బంగారం, వెండి, వజ్ర వైఢుర్యాలు ఉపయోగించి కట్టిన కట్టడం అగ్నికి ఆహుతి కాక దేవుని దృష్టిలో నిత్యం నిలబడి ఉండును.

పరిశుద్ధ గ్రంథానుసారం చేయబడని బోధనలు క్రీస్తు తీర్పుకు నిలబడక మాడి బూడిదై పోవును. అలాగే తప్పుడు ఉద్దేశ్యాలతో లోక సంబంధమైన రీతిలో మానవ సంబంధమైన రీతిలో చేయబడినవి కూడా అలాగే మాడి బూడిదైపోవును. ఇతరుల మెప్పును ఉద్దేశ్యించి చేయు కార్యం ఏదైనను దైవ సమ్మతి పొందజాలరు. మానవుని దృష్టిలో ఇవి ఈనాడు ఇలా

కనబడకపోవచ్చు కాని భవిష్యత్తులో తప్పని సరిగా బహిర్గతం కాగలవు, అని పౌలు వారించెను. వ్యక్తిగతంగా నేను చేస్తున్నపని కర్ర, గడ్డి, కొయ్య వంటిదైతే అనగా విలువ లేనిదైతే అది ఇప్పుడే తెలుసుకొని పశ్చాత్తాప పడి ఆలశ్యం కాకముందే మార్పు కోసం ప్రార్థిస్తాను.

## మన ఉద్దేశ్యాలను పరిశీలించుకోవాలి

మన ఉద్దేశ్యాలను సరిగా గుర్తించ లేక మోసపోవటం చాలా సులభం. నాకుగా నేను మోసపోయాను. మన ఉద్దేశ్యాలు నిష్కల్మషమైనవని ఎలా తెలుసు కోవడం? దేవుని ప్రార్థించి మన ఉద్దేశ్యాలు మంచివేనా అని తెలుసుకోవచ్చు, మన ఆలోచనలు, క్రియలు జాగ్రత్తగా గమనించుకుంటూ ఉండాలి. ప్రార్థన చేయండి, బీదలకు రహస్యంగా సహాయం చేయండి అని యేసుక్రీస్తు మనకు చెప్పియున్నాడు. ఇలాగ చేస్తున్నట్లయితే దేవుని మెప్పుకోరి చేస్తున్నట్లు గుర్తు. ఇతరులు మనలను గమనిస్తున్నపుడు దేవునికి విధేయులుగా ఉన్నట్లయితే మనం పెద్ద పొరపాటు చేస్తున్నట్లు గుర్తు లేదా పరువు పోయేటంత తప్పుడు పనులు చేయకుండా ఎవరికి తెలియని చిన్న చిన్న పాపాలు చేస్తున్నట్లయితే మన ఉద్దేశ్యంలో తప్పు ఉన్నదని గ్రహించాలి. మనం నిజంగా దేవుని మెప్పు పొందాలని ప్రయత్నిస్తున్నట్లయితే చిన్న విషయంలోను పెద్ద విషయంలోను ఇతరులకు తెలిసినా తెలియక పోయినా మన వాక్కు చేతను తలంపు చేతను, క్రియ చేతను దేవునికి విధేయులమై ఉంటాం. ఎందుకంటే మన ప్రతి ఆలోచన, తలంపు దేవునికి తెలుసు, దేవుని మెప్పుకోరి చేసేవి ఏవయినా దీవించబడతాయి.

మన ఉద్దేశ్యాలు సరైనవైతే కేవలం జన సంఖ్య కోసం చర్చిని అభివృద్ధి చేసే వారి వెంట వెళ్ళము. ఎందుకంటే ఇలాంటి వాళ్లు చర్చి జనసంఖ్యను మాత్రం పెంచుతారు గాని క్రీస్తు ఆజ్ఞానుసారం నడుచుకునే నిజమైన శిష్యులను మాత్రం తయారుచేయలేరు.

మనం దేవుని వాక్యం సంపూర్ణంగా బోధిద్దాం. లోకసంబంధ విషయాలను ఆదరించే జనం ఆధ్యాత్మిక చింతన లేని జనం ఆచరించే అంశాలపైనే దృష్టి ఉంచటం సరికాదు.

సువార్త బోధన చేసేటప్పుడు పరిశుద్ధ గ్రంథంలోని సంపూర్ణ సారంశం దృష్టిలో ఉంచుకొని చేయాలి తప్ప, వక్రీకరించె విధంగా ఉండరాదు.

ప్రజల గుర్తింపు కోసము మనకు బిరుదులు, వ్యక్తిగత సన్మానాలు ఆశించం.

ధనికులకు సేవచేయము.

భూ సంబంధమైన సంపాదన కూడబెట్టక, అతి సామాన్యమైన జీవితం జీవిస్తూ మన సంఘం ఎదుట మార్గదర్శకంగా జీవింతుము.

మన బోధలు దేవుని సమ్మతమైనవి అయినవా కావా అను దానిని గూర్చి ఎక్కువగా ఆలోచిస్తాం. అంతేకాని ప్రజల మెప్పుకొరకు ఆశించం.

ఇప్పుడు దీనిని బట్టి మన ఉద్దేశ్యాలు ఎలా ఉన్నాయి?

## శిష్యులను తయారు చేసే పరిచర్యను ఆటంకపరుస్తున్న సింతం

శిష్యులుగా తీర్చ తలచిన గురువు ఆ ఉద్దేశానికి వ్యతిరేకంగా పనిచేసే విషయాలను

ఎప్పుడు బోధించడు. ***యేసు ప్రభువుకు అవిధేయత చూపేలా ప్రజలను తయారుచేసే విషయాలను అతడు ఎప్పుడూ బోధించడు***. తీర్పును గురించిన భయమనేది లేకుండ, దేవుని కృప, పాపముచేయుటకు ఒక సాధనంగా ఉంటుందని అతడు ఎప్పుడు ప్రకటించడు. దాని బదులుగా దేవుని కృప, చేసిన పాపం గురించి పశ్చాత్తాప పడేలా చేసి, పాపమును జయించి జీవించేలా చేస్తుందని బోధిస్తాడు. పాపమును అధిగమించి జీవించగలిగిన వారే దేవుని రాజ్యమును పొందగలరని వాక్యము చెప్పుచున్నది (ప్రకటన 2:11, 3:5, 21:7).

ఈనాటి కొంత మంది బోధకులు దురదృష్టవశాత్తు పరిశుద్ధ గ్రంథం వాక్యానుసారం లేని కొన్ని సిద్ధాంతాలను ప్రచారం చేయుచున్నారు. ఇది శిష్యులుగా మార్చుటకు చేయు ప్రయత్నానికి చాలా నష్టం కలిగించును. అమెరికా దేశంలో ఇలాంటి సిద్ధాంత మొకటి బాగా ప్రజాదరణ పొంది వాడుకలో ఉంది. ఇది ఏంటంటే ***నిబంధనలు లేని శాశ్వత కాపుదల*** లేక "ఒక్కసారి రక్షింపబడితే ఎల్లప్పుడు రక్షణపొంది ఉండటం." ఈ సిద్ధాంతము యొక్క అర్థం ఏమిటంటే పునర్జీవనం పొందిన వారు శాశ్వత రక్షణ ఎప్పటికి కోల్పోరు. వారి జీవితాలను ఎలా గడిపినప్పటికీ వారు రక్షణ కలిగే ఉంటారనే సిద్ధాంతం. ఎందుకంటే కృప ద్వార రక్షింపబడుతాం కనుక అదే కృప మొదట రక్షణ కొరకు ప్రార్థించే వారిని రక్షించి ఆ రక్షణ ఎల్లప్పుడు వారికి ఉండేలా చేస్తుందని వారి వాదన. ఇలాకాక జనులు వారి స్వకార్యముల వల్ల రక్షణ పొందినట్లు చెప్పడమే అవుతుంది అని వారు అంటుంటారు.

సహజంగా ఇలాంటి ఉద్దేశ్యం పరిశుద్ధతకు చాలా హానికరం. దేవుని రాజ్యంలోనికి ప్రవేశించుటకు క్రీస్తునకు విధేయులై ఉండుట అవసరం లేదని అని పిస్తుంది. అప్పుడు యేసు క్రీస్తునికి ఇంకా విధేయులై ఉండుటకు అవసరం కనబడదు. ఈ పుస్తకంలో నేను ముందుగా సూచించిన విధంగా దైవానుగ్రహము ఉన్నంత మాత్రాన క్రీస్తుకు విధేయులై ఉండే బాధ్యత వారికి లేదను కోవటం తప్పు. వాక్యం ఏమిచెబుతోంది అంటే, కేవలం దైవానుగ్రహమే కాకుండా దేవునియందు విశ్వాసం కూడా అవసరమని చెబుతుంది (ఎఫెసీ 2:8). దైవానుగ్రహం, విశ్వాసం, రక్షణ పొందుటకు అవసరం. విశ్వాసం కలిగియుండుట దైవానుగ్రహానికి సరియైన స్పందన మరియు నిజమైన విశ్వాసము పశ్చాత్తాపానికి దారి తీస్తుంది. క్రియ లేని విశ్వాసం మృతమైనది మరియు నిరుపయోగమైనది. అది రక్షణ కల్గించలేదు (యాకోబు 2:14-26)

అందుకనే పరిశుద్ధ గ్రంథం పదే పదే ఏమని ప్రకటిస్తున్నదంటే రక్షణ కొనసాగాలంటే విశ్వాసం విధేయత కూడ కొనసాగాలి. పరిశుద్ధ గ్రంథంలో ఈ విషయాన్ని తేటతెల్లం చేసేవి చాలా ఉన్నాయి. ఉదాహరణకు పౌలు కొలస్స విశ్వాసులకు తన లేఖలో ఈ విధంగా వ్రాసియున్నాడు:

> మరియు గత కాలమందు దేవునికి దూరస్థులును, మీ దుష్క్రియలవలన మీ మనస్సులో విరోధభావముగలవారునై యుండిన మిమ్మును కూడ తన సన్నిధిని పరిశుద్ధులుగాను నిర్దోషులుగాను నిరపరాధులుగాను నిలువబెట్టుటకు ఆయన మాంసయుక్తమైన

> దేహమందు మరణమువలన ఇప్పుడు మిమ్మును సమాధానపరచెను. పునాదిమీద కట్టబడినవారై స్థిరముగా ఉండి, మీరు విన్నట్టియు, ఆకాశముక్రింద ఉన్న సమస్త సృష్టికి ప్రకటింపబడినట్టియు ఈ ***సువార్తవలన కలుగు నిరీక్షణనుండి తొలగిపోక, విశ్వాసమందు నిలిచియుండినయెడల*** ఇది మీకు కలుగును. పౌలను నేను ఆ సువార్తకు పరిచారకుడనైతిని (కొలస్సీ 1:21-23).

ఇంతకన్నా స్పష్టముగా చెప్పవలెనా. వేదాంత శాస్త్ర పండితుడు మాత్రమే, పౌలు చెప్పిన విషయాన్ని అపార్థం చేసుకోవటం, వక్రీకరించటం, చేయగలడు. మనం విశ్వాసంలో కొనసాగితే క్రీస్తు మన నిందారాహిత్యమును ధ్రువీకరించును. ఇదే సత్యము (రోమా 11:13-24, 1కొరంథీ 15:1-2 మరియు హెబ్రీ 3:12-14; 10:38-39)లో పలుమారులు తెలపబడియున్నది. తుది రక్షణ మన విశ్వాసం కొనసాగింపుపైనే ఆధారపడియున్నది. ఇవన్నియు ***అయితేనే*** అనే షరతును కలిగియున్నవి.

## పరిశుద్ధత యొక్క అవసరత

విశ్వాసి పాపం చేసి నిత్య జీవమును కోల్పోవునా? దీనికి జవాబు ఈ క్రింద ఉదహరించబడిన వచనములలో దొరుకుతుంది. పాపము చేయువారు దేవుని రాజ్యమును స్వతంత్రించుకోరు అని ఈ వచనములన్నీ హామీ ఇస్తున్నాయి. పౌలు పొందుపరచిన ఈ క్రింది జాబితాలోని పాపములను విశ్వాసి చేస్తూవుంటే అతను రక్షణ పొందే అవకాశాన్ని పోగొట్టుకుంటాడు

> అన్యాయస్థులు దేవుని రాజ్యమునకు వారసులు కానేరరని మీకు తెలియదా? మోసపోకుడి; జారులైనను, విగ్రహారాధికులైనను వ్యభిచారులైనను ఆడంగితనము గలవారైనను, పురుష యోగులైనను, దొంగలైనను లోభులైనను, త్రాగుబోతులైనను, దూషకులైనను, దోచుకొనువారైనను దేవుని రాజ్యమునకు వారసులు కానేరరు (1 కొరింథీ 6:9-10).

> శరీరకార్యములు స్పష్టమైయున్నవి; ***అవేవనగా, జారత్వము, అపవిత్రత, కాముకత్వము, విగ్రహారాధన, అభిచారము, ద్వేషములు, కలహము, మత్సరములు, క్రోధములు, కక్షలు, భేదములు, విమతములు, అసూయలు, మత్తతలు, అల్లరితోకూడిన ఆటపాటలు మొదలైనవి. వీటినిగూర్చి నేను మునుపు చెప్పిన ప్రకారము ఇట్టి వాటిని*** చేయువారు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొనరని మీతో స్పష్టముగా చెప్పుచున్నాను (గలతీ 5:19-21).

వ్యభిచారియైనను, అపవిత్రుడైనను, విగ్రహారాధికుడైయున్న లోభియైనను క్రీస్తుయొక్కయు దేవునియొక్కయు రాజ్యమునకు హక్కుదారుడు కాడను సంగతి మీకు నిశ్చయముగా తెలియును. వ్యర్థమైన మాటలవలన ఎవడును మిమ్మును మోసపరచ నియ్యకుడి; ఇట్టి క్రియల వలన మన దేవుని ఉగ్రత అవిధేయులైనవారిమీదికి వచ్చును, గనుక మీరు అట్టివారితో పాలివారై యుండకుడి (ఎఫెసీ 5:5-6).

పౌలు విశ్వాసులకు వ్రాయుచున్నప్పుడు ప్రతి సంధర్భంలోను వారిని హెచ్చరిస్తూ వచ్చాడు. తాను సూచించిన పాపములు చేయుచు ఇంకను దేవుని రాజ్యం స్వతంత్రించుకుంటాము అని వారు భావిస్తుంటారేమో అన్న ఉద్దేశ్యంతో వారిని రెండుమారులు హెచ్చరించాడు.

యేసు మిక్కలి ఆప్తులైన శిష్యులగు పేతురు, యోహాను, ఆంద్రేయ, యాకోబు తన రెండవ రాకడకు సిద్ధంగా లేని పక్షంలో నరకమునకు త్రోసివేయబడే అవకాశం గురించి హెచ్చరించెను. ఈ క్రింది పదాలతో వారిని ఉద్దేశ్యించి ప్రసంగించెను కాని అవిశ్వాసులైన గుంపునుద్దేశించి కాదు.

కావున ఏ దినమున **మీ ప్రభువు** వచ్చునో మీకు తెలియదు గనుక మెలకువగా నుండుడి. ఏ జామున దొంగవచ్చునో యింటి యజమానునికి తెలిసియుండినయెడల అతడు మెలకువగా ఉండి తన యింటికి కన్నము వేయనియ్యడని మీరెరుగుదురు మీరనుకొనని గడియలో మనుష్య కుమారుడు వచ్చును గనుకనే **మీరును**(పేతురు, యాకోబు, యోహాను మరియు ఆంద్రెయ) సిద్ధముగా ఉండుడి.

యజమానుడు తన యింటివారికి తగినవేళ అన్నము పెట్టుటకు వారిపైన ఉంచిన నమ్మకమైనవాడును బుద్ధిమంతుడునైన దాసుదెవడు? యజమానుడు వచ్చినప్పుడు ఏ దాసుడు ఈలాగు చేయుచుండుట అతడు కనుగొనునో ఆ దాసుడు ధన్యుడు. అతడు తన యావదాస్తిమీద వాని నుంచునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. అయితే దుష్టుడైన యొక దాసుడు - నా యజమానుడు ఆలస్యము చేయుచున్నాడని తన మనస్సులో అనుకొని, తనతోడి దాసులను కొట్ట మొదలుపెట్టి, త్రాగుబోతులతో తినుచు త్రాగుచునుంటె ఆ దాసుడు కనిపెట్టని దినములోను వాడనుకొనని గడియలోను వాని యజమానుడు వచ్చి వానిని నరికించి వేషధారులతో కూడ వానికి పాలు నియమించును. అక్కడ ఏడ్పును పండ్లు కొరుకుటయు నుండును (మత్తయి 24:42-51).

ఈ కథలో మనం నేర్చుకున్న నీతి ఏమిటి? అదేదనగా ‘‘పేతురు, యాకోబు,

యోహాను, మరియు ఆంద్రెయ ఆ కపటి సేవకునివలె ఉండరాదని అర్థం.[29]

ఇప్పుడు చెప్పిన సారాంశమును బలపరచుటకు క్రీస్తు వెంటనే తన ప్రియ శిష్యులకు పది మంది కన్యకల ఉపమానమును ఈ విధంగా బోధించెను. పదిమంది కన్యకలును వరుడి కోసం మొదట సిద్ధంగా ఉండిరి. కాని ఆ తరువాత వారిలో అయిదుగురు కన్యకలు సిద్ధంగా లేకపోవటం చేత ఆ వివాహ కార్యమునకు అనుమతించబడలేదు. యేసు ఈ ఉపమానమును ముగించుచు, "మీరు కూడా (పేతురు, యోహాను, యాకోబు, ఆంద్రేయ) మెలకువగా ఉండుడి మీకు ఆ దినమైనను గడియయైనను తెలియదు" అనెను (మత్తయి 25:13). అనగా "పేతురు, యోహాను, యాకోబు, ఆంద్రేయ మీరు కూడా ఆ అయిదుగురు బుద్ధి లేని కన్యకలవలె నుండకుడి" అని అర్థం. పేతురు, యాకోబు, యోహాను, ఆంద్రేయలో ఇలాంటి లోపం లేని యెడల యేసు వారిని వారించాల్సిన అవసరం ఉండేదికాదు.

యేసు వెను వెంటనే వారికి తలాంతులు కలవారి ఉపమానాలు చెప్పెను. తిరిగి అదే సందేశము ఈ ఉపమానములో చూడగలము. "ఒక తలాంతుగల సేవకునివలె ఉండకుడి. ఏలయనగా యజమాని తిరిగి వచ్చినప్పుడు యజమాని అప్పజెప్పిన దానిని నెరవేర్చి చూపుటకు ఏమియు లేకుండెను." ఆ ఉపమానం చివరిలో క్రీస్తు ఈలాగున చెప్పెను, "అనర్హుడైన సేవకుడను వెలుపల అంధకారములోనికి వెలివేయుడి; అచ్చట దుఃఖం, కోపం, క్రోధం, పశ్చాత్తాపం ఉండును" (మత్తయి 25:30). యేసు తన వర్తమానమును స్పష్టముగా తెలియజేయలేదు. దానిని అపార్థం చేసుకొనుట కేవలం వేద శాస్త్ర పండితులకు మాత్రమే సాధ్య పడును. పేతురు, యాకోబు, యోహాను మరియు ఆంద్రేయ అందరును యేసు తిరిగి వచ్చినప్పుడు ఆయనకు విధేయులుగ ఉండని పక్షమున నరకములోనికి త్రోసివేయబడే ప్రమాదమున్నది. ఆ నలుగురికి అలాంటి ప్రమాదం ఉన్నయెడల మనందరికి కూడా ఆ ప్రమాదం ఉన్నదని గ్రహించుడి. ఎవరైతే తన తండ్రి చిత్తానుసారంగా నడుచుకొందురో వారే పరలోక రాజ్యం చేరగలరని యేసు వాగ్దానం చేసెను (మత్తయి 7:21).[30]

ఎవరైతే షరతులు లేని శాశ్వత రక్షణ గురించి తప్పుడు సిద్ధాంతము బోధింతురో వారు క్రీస్తుకు వ్యతిరేకంగా పనిచేయుచు సాతానుకు సాయపడుచున్నారని, యేసు మరియు శిష్యులు బోధించినదానికి వ్యతిరేకంగా బోధిస్తున్నారని గ్రహించండి. యేసు తాను ఆజ్ఞాపించిన వాటన్నిటికి శిరసావహించే శిష్యులను తయారుచేయమని ఇచ్చిన ఆదేశాన్ని వారు నిరర్థకము

---

[29] కొంత మంది సేవకులు యేసు తన ముఖ్య శిష్యులను వారించిన విషయాలను గమనించక పోవటం ఆశ్చర్యకరం. అవిధేయుడైన సేవకుడు విశ్వాసికాగా, ఏడుపు మరియు పళ్లు కొరుకుట కోపం అనునది దేవుని రాజ్యం వెలుపటి స్థానమును తెలియజేస్తున్నది. ఇచ్చట అవిధేయులైన విశ్వాసులు తాత్కాలికంగా ఉంచబడి వారు నష్టపోయిన బహుమానాల గురించి బాధపడుచున్నప్పుడు యేసు వారి కన్నీరు తుడిచి వారిని దేవుని రాజ్యం లోనికి ఆహ్వానించును.

[30] వాస్తవంగా క్రైస్తవులు ఒక పాపం చేసినంత మాత్రాన వారి రక్షణ వెంటనే కోల్పోరు. వారి పాపముల కొరకు క్షమించమని కోరిన వారు దేవునిచే క్షమించబడుతారు (అదికుడా వారియెడల పాపము చేసిన వారిని వారు క్షమించితేనే). దేవుని మన్నింపు కొరకు ప్రార్థించని వారు దేవునిచే శిక్షింపబడే ప్రమాదం ఉన్నది. దేవుని క్రమశిక్షణ యెడల వారి హృదయాలను కఠిన పరచుకొని ఉన్నవారు వారి రక్షణను కోల్పోయే ప్రమాదములో పడతారు.

చేస్తున్నారు, మరియు ఇరుకుగా ఉండే పరలోక మార్గమును మూసివేసి నరకమునకు పోవు దారిని విశాలము చేస్తున్నారు.[31]

## శిష్యులను తయారుచేయు పరిచర్యను ఆటంకపరుస్తున్న మరియొక ఆధునిక సిద్ధాంతము

రక్షణ పొందుటకు పరిశుద్ధత అవసరములేదనే దురభిప్రాయమును ప్రజల్లో కలిగించటములో కేవలం షరతులు లేని శాశ్వత రక్షణను గూర్చిన బోధన మాత్రమే కారణం కాదు. దేవుని ప్రేమ అప్పుడప్పుడు శిష్యులను చేయు ప్రక్రియను నిష్ప్రయోజనం చేస్తుంటుంది. బోధకులు తరచుగా ప్రజలతో చెబుతుంటారు, "దేవుడు నీ పట్ల ఎటువంటి షరతులు లేని ప్రేమను చూపిస్తున్నాడు." ఆ మాటలకు ప్రజలు ఈ అర్థం తీసుకుంటారు, "నేను దేవుని పట్ల విధేయత చూపినను చూపకపోయినను ఆయన నన్ను స్వీకరిస్తాడు, ప్రేమిస్తాడు," అని భావిస్తారు. అది నిజం కాదు.

బోధకులలో చాలామంది మారు మనస్సు పొందనివారిని దేవుడు నరకములోనికి త్రోసివేయునని నమ్ముతారు, వారి నమ్మకము సరియైనదే. ఇప్పుడు ఆ విషయం గురించి ఆలోచిద్దాం. ***వాస్తవంగా*** నరకములోనికి త్రోసివేసెడి వారి గురించి దేవునికి సమ్మతం లేదు. కావున వారిని ఆయన ప్రేమిస్తున్నాడని ఎందుకు చెప్పబడింది? నరకములోనికి త్రోసివేయబడెడి వారు దేవునిచేత ప్రేమించబడుతారా? దేవుడు వారిని ప్రేమిస్తున్నాడని వారు నీతో చెబుతారనుకుంటున్నావా? చెప్పరు. దేవుడు వారిని ప్రేమిస్తున్నానని చెప్పునా? చెప్పరు! వారిపట్ల ఆయనకు అసహ్యం ఉన్నది. అందుకనే వారిని నరకమునందు శిక్షించుచున్నారు. దేవునికి వారి పట్ల ప్రేమగాని సమ్మతం గాని లేవు.

ఇలావుండగా, ఈ భూలోకంలోని పాపులయెడల దేవుని ప్రేమ కేవలం దయగల ప్రేమ అది తాత్కాలికమైనది, అంతేకాని వారియందు సమ్మతితో కూడిన ప్రేమ కాదు అది.

---

[31] క్రైస్తవుడు తన రక్షణను కోల్పోవును అన్న విషయాన్ని ఎవరైతే అంగీకరించరో వారు క్రింద ఇవ్వబడిన లేఖన భాగములను పరిశీలించవలెను: మత్తయి 18:21-35; 24:4-5, 11-13, 23-26, 42-51; 25:1-30; లూకా 8:11-15; 11:24-28; 12:42-46; యోహాను 6:66-71; 8:31-32,51; 15:1-6; అపొ 11:21-23; 14:21-22; రోమా6:11-23; 8:12-14, 17; 11:20-22; 1 కొరింథీ 9:23-27; 10:1-21; 11:29-32; 15:1-2; 2 కొరింథీ 1:24; 11:2-4; 12:21; 13:5; గలతీ 5:1-4; 6:7-9; ఫిలిప్పీ 2:12-16; 3:17-4:1; కొలస్స 1:21-23; 2:4-8, 18-19; 1 థెస్స 3:1-8; 1 తిమోతి 1:3-7, 18-20; 4:1-16; 5:5-6, 11-15, 6:9-12, 17-19, 20-21; 2 తిమోతి 2:11-18; 3:13-15; హెబ్రీ 2:1-3; 3:6-19; 4:1-16; 5:8-9; 6:4-9, 10-20; 10:19-39; 12:1-17, 25-29; యాకోబు 1:12-16; 4:4-10; 5:19-20; 2 పేతురు 1:5-11; 2:1-22; 3:16-17; 1 యోహాను 2:15-2:28; 5:16, 2యోహాను 6-9; యూదా 20-21, ప్రకటన2:7, 10-11, 17-26; 3:4-5, 8-12, 14-22; 21:7-8, 22:18-19. షరతులు లేని రక్షణ సిద్ధాంతాన్ని బోధించేవారు ఇచ్చే లేఖన భాగములు కేవలం రక్షణ విషయంలో దేవుని నిజాయితీని నొక్కి చెబుతున్నాయే తప్ప మానవుడి బాధ్యత ఏమిటి అన్నది తెలుపవు. కాబట్టి వాటిని నేను ఇచ్చిన లేఖన భాగములతో సమన్వయపరచుటకు వాటి అర్థమును గ్రహించాలి. దేవుడు తను ఇచ్చిన వాగ్దానమును నిలబెట్టుకుంటాడు కనుక అందరూ అలాగున చేస్తారని అనుకోకూడదు. నేను నా భార్యను విడనాడనని వాగ్దానము చేశాను కనుక ఆ ప్రకారం నడుచుకుంటున్నాను, అంతమాత్రంచేత నా భార్య నన్నువెన్నటికీ విడనాడదని చెప్పలేను.

వారియందు దయతో తన తీర్పును వాయిదా వేస్తు వారికి పశ్చాత్తాప పడే అవకాశం ఇస్తున్నాడు. వారు క్షమించబడుటకు యేసు మరణించి వారికి ఒక మార్గం ఏర్పరచెను. ఇందు మేరకు దేవుడు వారిని ప్రేమిస్తున్నాడని చెప్పబడింది. కాని ఆయన వారిని ఎప్పుడు అంగీకరించలేదు. ఒక తండ్రి తన బిడ్డ మీద చూపే ప్రేమ లాంటి ప్రేమ ఆయన వారిపై చూపడు. దాని బదులుగా లేఖనములు ఈ విధంగా చెబుతున్నాయి, “తండ్రి తన కుమారులయెడల జాలి పడునట్లు యెహోవా **తనయందు భయభక్తులు** గలవారి యెడల జాలిపడును (కీర్తన 103:13). దీనినిబట్టి దేవుని యందు భయభక్తులు లేనివారి యెడల దేవునికి సానుభూతి ఉండదని చెప్పవచ్చును. ఒక హంతకుడు మరణశిక్ష బదులు జీవితఖైదు పొందితే అతని పట్ల న్యాయమూర్తి కనపరచిన దయవంటిదే, దేవుడు పాపాత్ముల యెడల చూపు దయ.

అపొస్తలుల కార్యముల గ్రంథంలో సువార్తను బోధించిన వారెవ్వరు కూడా రక్షింపబడని వారితో దేవుడు వారిని ప్రేమిస్తున్నాడని చెప్పలేదు ఆ విధంగా ఎక్కడా వ్రాయబడలేదు. దాని బదులుగా బైబిలు గ్రంథంలోని బోధకులు దేవుని యొక్క ఉగ్రత గురించి ప్రజలను హెచ్చరించారు. వారిని దేవుడు సమ్మతించడని , వారు ప్రమాదంలో ఉన్నారని, వారి జీవితాలను మార్చుకోవలసిన అవసరం ఉన్నదని వారికి తెలియజేస్తు పశ్చాత్తాపం చెందుమని పిలిచారు. మిమ్ములను దేవుడు ప్రేమిస్తున్నాడు అన్న ఆ ఒక్క విషయము మాత్రమే వారు ప్రజలకు చెప్పివుండినచో (నేటి సేవకులు చేస్తున్న రీతిగా) వారు తాము ప్రమాదంలో లేమని, దేవుని ఉగ్రతకు లోనుకావటంలేదని, పశ్చాత్తాప పడవలసిన అవసరంలేదన్న తప్పుడు ఆలోచనకు నడిపించిన వారవుతారు.

## పాపులయెడల దేవునికి ఉన్న ద్వేషం

పాపులయెడల దేవునికి ప్రేమకలదు అని నేడు చెప్పబడుతున్న దానికి వ్యతిరేకంగా, లేఖనములు దేవుడు పాపిని **అసహ్యించుకొనును** అని తెలియజేస్తున్నాయి:

> డాంబికులు నీ సన్నిధిని నిలువలేరు: పాపము చేయు వారందరు నీకు అసహ్యులు. అబద్ధమాడువారిని నీవు నశింపజేయుదువు. కపటము చూపి నరహత్య జరిగించు వారు యెహోవాకు అసహ్యులు. (కీర్తన 5:5-6).
>
> యెహోవా నీతిమంతులను పరిశీలించును. దుష్టులును బలాత్కారాసక్తులును ఆయనకు అసహ్యులు (కీర్తన 11:5).
>
> నా మందిరమును నేను విడిచి యున్నాను, నా స్వాస్థ్యమును విసర్జించియున్నాను, నా ప్రాణ ప్రియురాలిని ఆమె శత్రువులచేతికి అప్పగించియున్నాను. నా స్వాస్థ్యము నాకు అడవిలోని సింహము వంటిదాయెను; ఆమె నామీద గర్జించుచున్నది కనుక **నేను ఆమెకు విరోధినైతిని** (యిర్మీయా 12:7-8).
>
> వారి చెడుతనమంతయు గిల్గాలులో కనబడుచున్నది; అచ్చటనే **నేను**

***వారికి విరోధినైతిని***, వారి దుష్టక్రియలను బట్టి ***వారినికను ప్రేమింవక*** నా మందిరములో నుండి వారిని వెలివేతును వారి యధిపతులందరును తిరుగుబాటు చేయువారు (హోషేయ9:15).

దేవుడు చెడుకార్యములను మాత్రమే ద్వేషించటం లేదు దానితో పాటు వాటిని చేయువారిని కూడా ద్వేషించునని అంతకుముందు మనం చూసిన వాక్యములన్నియు చెప్పుచున్నవి. ఈ విషయమును గమనించవలెను. దేవుడు పాపమును ద్వేషించునుగాని పాపం చేయువానిని ద్వేషించడు అనే నానుడిపై ఇది ఆలోనను రేకెత్తిస్తున్నది. మానవుడు చేసిన కార్యముల నుండి అతనిని వేరు చేసి చూడలేము. **అతను చేసే *కార్యమును* బట్టి అతను ఏమిటన్నది *బహిర్గతమవుతుంది***. కాబట్టి దేవుడు కేవలం పాపమునే కాదు, పాపం చేయు వారిని కూడా ద్వేషించును. దేవునికి నచ్చనిది మానవుడు చేసినప్పటికి ఆయన దానికి సమ్మతించినట్లయితే ఆయన సామరస్యము లేని వాడవుతాడు. మానవుల తీర్పునందు ***ప్రజలు*** తాము చేసిన నేరమునకు  విచారించబడిన తరువాత సరిపడ శిక్ష విధింపబడుదురు. మనము నేరమును ద్వేషించము గాని నేరము చేసిన వారిని సమ్మతిస్తాము.

## దేవుడుచే తిరస్కారం పొందు మనుష్యులు

దేవుడు కొంతమంది వ్యక్తులను ద్వేషించుటయే కాదు ఆయన కొంత మంది పాపులను  అసహ్యించుకొనును లేదా వారు ఆయనకు అసహ్యమని లేఖనములు రూఢిగాచెప్పుతున్నాయి. ఈ క్రింద ఇవ్వబడిన లేఖన భాగములను పరిశీలించినచో ఈ ప్రజలు **చేసే** కార్యములు దేవునికి అసహ్యముగా ఉన్నాయని చెప్పబటం లేదు కాని **వారు వ్యకిగతంగానే** దేవునికి అసహ్యం కలిగింతురు  అని చెప్పబడుతున్నాయి. దేవుడు వారి పాపములను కాక వారిని అసహ్యించుకుంటున్నాడు అని చెబుతున్నాయి.[32]

స్త్రీ,పురుషవేషము వేసికొనకూడదు; పురుషుడు స్త్రీ వేషమును ధరింపకూడదు; ఆలాగు చేయువారందరు నీ దేవుడైన యెహోవాకు **హేయులు** (ద్వితీ 22:5).

ఆలాగు చేయని ప్రతివాడును, అనగా అన్యాయముచేయు ప్రతివాడును నీ దేవుడైన యెహోవాకు **హేయుడు** (ద్వితీ 25:16).

మీరు మీ కుమారుల మాంసమును తినెదరు, మీ కుమార్తెల మాంసమును తినెదరు. నేను మీ ఉన్నత స్థలములను పాడుచేసెదను;

---

[32] దేవుని ద్వేషం మరియు పాపులయెడల ఉన్న అసహ్యం గురించి వ్రాసిన లేఖనములన్నీ పాతనిబంధనలో ఉన్నాయని వాదించవచ్చు. కాని పాత నిబంధన నుండి కొత్త నిబంధన వరకు పాపులయెడల దేవుని వైఖరి మారలేదు. మత్తయి 15:22-28లో యేసు ఒక కనాను స్త్రీని కలిసిన దృష్టాంతము, పాపులయెడల దేవుని వైఖరికి ఒక చక్కటి క్రొత్తనిబంధన ఉదాహరణం. మొదట యేసు ఆమె అభ్యర్థనలను లెక్కచేయలేదు, మరియు ఆమెను ఒకరితో పోల్చాడు. ఆమె పట్టువదలని విశ్వాసం ఆమెపట్ల యేసుకు దయకలిగేలా చేసింది. పరిసయ్యులు మరియు శాస్త్రులయెడల యేసు యొక్క వైఖరిని సమ్మతించే ప్రేమగా అనుకోలేము (మత్తయి 23 చూడుము).

మీ విగ్రహములను పడగొట్టెదను; మీ బొమ్మల పీనుగుల మీద మీ పీనుగులను పడవేయించెదను. నా మనస్సు మీ యందు **అసహ్యపడును** (లేవీ 26:29-30).

డాంబికులు నీ సన్నిధిని నిలువలేరు, పాపము చేయువారందరు నీ కసహ్యులు. అబద్ధమాడువారిని నీవు నశింపచేయుదువు, కపటము చూపి నరహత్య జరిగించువారు యెహోవాకు **అసహ్యులు** (కీర్తన 5:5-6).

కుటిలవర్తనుడు యెహోవాకు **అసహ్యుడు**, యథార్థవంతులకు ఆయన తోడుగా నుండును (సామె 3:32).

మూర్ఖచిత్తులు యెహోవాకు **హేయులు**, యథార్థముగా ప్రవర్తించువారు ఆయనకిష్టులు (సామె 11:20)

గర్వహృదయులందరు యెహోవాకు **హేయులు**; నిశ్చయముగా వారు శిక్ష నొందుదురు (సామె 16:5)

దుష్టులు నిర్దోషులని తీర్పు తీర్చువాడు, నీతిమంతులు దోషులని తీర్పు తీర్చువాడు వీరిద్దరును యెహోవాకు **హేయులు** (సామె 17:15).

ఇలాంటి వాక్యములతో పాపులయందు దేవుని ప్రేమ గురించి నొక్కి చెబుతున్న ఇతర వాక్యములతో ఎలా సమన్వయ పర్చుకొందుము? దేవుడు పాపులను ప్రేమిస్తున్నాడని ఓపక్క చెప్పబడుతుండగా ఆయన వారిని అసహ్యించుకుంటున్నాడు, మరియు ద్వేషిస్తున్నాడని ఎలా చెప్పబడుతోంది?

ఆయన ప్రేమ అన్ని సందర్భములలో ఒకే లాగున ఉండదని గమనించాలి. ఒక్కోసారి ఆయన ప్రేమలో షరతులు ఉండవు. దీనిని "దయగల ప్రేమ" అని చెప్పవచ్చును. ఈ రకమైన ప్రేమ "ఏది ఏమైన్పటికీ నేను నిన్ను ప్రేమిస్తున్నాను" అని చెబుతుంది. ఇది ప్రజలు చేసే క్రియలతో సంబంధం లేకుండా వారిని ప్రేమిస్తుంది. ఇది పాపుల యెడల దేవుడు చూపించు ప్రేమ.

***దయగల ప్రేమకు షరతులతో కూడిన ప్రేమకు*** వ్యత్యాసమున్నది. దీనిని "సమ్మతించే ప్రేమ" అని అనవచ్చును. ఇది సంపాందించుకొనిన ప్రేమ లేదా ప్రాప్తించిన ప్రేమ. "ఫలానా కారణం చేత నేను నిన్ను ప్రేమిస్తున్నాను" అని ఈ ప్రేమ చెబుతోంది.

షరతులతో కూడిన ప్రేమ అసలు ప్రేమేకాదని కొందరి భావన. వారు ఆ ప్రేమను చులకన చేస్తూ అటువంటి ప్రేమ స్వార్థ పూరితమైనదని అసలు దేవుని ప్రేమవంటిది కాదని చెబుతుంటారు.

ఏది ఏమైనప్పటికి దేవుడు షరతులతో కూడిన ప్రేమను కలిగి ఉన్నాడన్నది

వాస్తవం. దానికి సంబంధించిన వాక్యమును త్వరలో చూస్తాం. ***సమ్మతించే ప్రేమను*** హేళన చేయకూడదు. ***సమ్మతించే ప్రేమ*** ప్రధానమైన ప్రేమ, నిజమైన దేవుని బిడ్డల యెడల దేవుడు కలిగివున్న ప్రేమ ఇది. దేవుని యొక్క దయగల ప్రేమ కంటే కూడా ఆయన ***సమ్మతించే ప్రేమను*** ఆశించవలెను.

## సమ్మతించే ప్రేమ తక్కువ స్థాయి ప్రేమా?

నీవు ఆగి నిన్ను నీవు ఈ విధంగా ప్రశ్నించుకొనుము: "ప్రజలు నా యందు ఎటువంటి ప్రేమను కలిగియున్నారు- ***దయగల ప్రేమ లేక సమ్మతించే ప్రేమా?***" తప్పనిసరిగా ప్రజలు నిన్ను "ఏదో ఒక కారణం చేత" ఇష్టపడాలనే కోరుకుంటావని నేను ఖచ్చితంగా చెప్పగలను . అంతేగాని "నీవెలాంటి వాడవైనను" నిన్ను ప్రేమించాలని కోరుకోవు.

"నేను నిన్ను ప్రేమించుటకు కారణము ఏమియు లేదు, నీ యెడల ప్రేమ చూపునట్లు చేయుటకు నీలో ఏమియు లేదు." అని నీ జీవితభాగస్వామి చెప్పటం నీకిష్టమా? లేదా "నిన్ను ప్రేమించుటకు ఎన్నో కారణాలు ఉన్నాయి, ఎందుకంటే నీలో నాకు నచ్చిన గుణాలు ఎన్నో ఉన్నాయి" అని చెప్పటం ఇష్టమా? వాస్తవంగా మన జీవితభాగస్వామి మన పట్ల ***నమ్మకంతో కూడిన ప్రేమ*** చూపాలనే ఇష్టపడుతాము. ఇదే ముఖ్యమైన ప్రేమ ఇలాంటి ప్రేమ జంటలను ఒకరి పట్ల ఒకరిని ఆకర్షితులుగా చేసి వారిని ఒకటిగా ఉంచుతుంది. ***నమ్మతించే ప్రేమ*** క్షీణించి తగ్గిపోయిన యెడల వారి మధ్య వివాహబంధం విడిపోవును. ఆ బంధం ఒకవేళ కొనసాగిన, దయగల ప్రేమవల్ల కొనసాగును. ఆ ప్రేమ ఇచ్చువారిలో వున్న దైవగుణమే ఈ ప్రేమకు కారణం.

***షరతులతో కూడిన ప్రేమ దయతో కూడిన ప్రేమ*** తక్కువ స్థాయి ప్రేమ అనుకోనవసరం లేదు. ***దయగల ప్రేమ*** ఇవ్వటం హర్షించదగ్గ విషయం. ***సమ్మతించే ప్రేమ*** పొందటం ఇంకా హర్షణీయం. క్రీస్తునందు ఆయన తండ్రియైన దేవుడు చూపినది సమ్మతితో కూడిన ప్రేమ. కాబట్టి అది మిక్కిలి ఘనతతోకూడిన విషయం. తండ్రియైన దేవుడు తన కుమారుడైన యేసు యెడల, కొంచెం కూడా ***దయతో కూడిన ప్రేమ*** చూపలేదు. ఎందుకంటే క్రీస్తులో ప్రేమించతగనిది ఏదియు లేదు. యేసు ఈ విధంగా సాక్ష్యమిచ్చాడు:

> నేను దాన్ని మరల తీసికొనునట్లు నా ప్రాణము పెట్టుచున్నాను; ***ఇందువలననే నా తండ్రి నన్ను ప్రేమించుచున్నాడు*** (యోహాను 10:17).

దీని ద్వార మనం చూసేది ఏమిటంటే చనిపోవుటకు సిద్ధపడిన యేసు యొక్క వినయ విధేయతే, తన తండ్రియైన దేవుని యొక్క ప్రేమకు పాత్రుని చేసింది. కాబట్టి సమ్మతించే ప్రేమలో తప్పేమీ లేదు. యేసు తన తండ్రియైన దేవుని ప్రేమకు పాత్రుడై ఆ ప్రేమను పొందాడు. తన తండ్రియొక్క ఆజ్ఞలను పాటించినందు వలననే తాను తండ్రియొక్క ప్రేమను పొందానని యేసు ప్రకటించాడు:

> తండ్రి నన్ను ఏలాగు ప్రేమించెనో నేనును మిమ్మును ఆలాగు

ప్రేమించితిని; నా ప్రేమయందు నిలిచి యుండుడి. **నేను నా తండ్రి ఆజ్ఞలు గైకొని ఆయన ప్రేమయందు నిలిచియున్న ప్రకారము** మీరును నా ఆజ్ఞలు గైకొనిన యెడల నా ప్రేమయందు నిలిచియుందురు (యోహాను 15:9-10)

ఈ వాక్యము చెబుతున్నట్లుగా మనము యేసు ఇచ్చిన మాదిరిని అనుసరించవలెను ఆయన ఆజ్ఞలను పాటించటము ద్వార ఆయన ప్రేమలో నిలిచియుందుము. ఈ లేఖన భాగములో ఆయన సమ్మతించే ప్రేమను గూర్చి స్పష్టముగా మాట్లాడుతున్నాడు, ఆయన ప్రేమను పొందాలని మనకు చెబుతూ మనము ఆయన ఆజ్ఞలను పాటించనిచో ఆయన ప్రేమను పోగొట్టుకుంటామని స్పష్టముగా చెప్పాడు. **ఆయన ఆజ్ఞలు పాటిస్తేనే మనం ఆయన ప్రేమయందు నిలిచి యుంటాము**. ఈ విషయం మనకు చాలా అరుదుగా బోధించబడుతున్నది. ఈ విషయాన్ని యేసు చెప్పినవిధంగా తప్పక బోధించాలి.

తండ్రియైన దేవుని యొక్క సమ్మతించే ప్రేమను పొందాలంటే ఆయన ఆజ్ఞలను శిరసావహిస్తేనే పొందగలమని యేసు రూఢిగా చెప్పెను:

మీరు నన్ను ప్రేమించి, నేను దేవునియొద్దనుండి బయలుదేరి వచ్చితినని నమ్మితిరి గనుక తండ్రి తానే మిమ్మును ప్రేమించుచున్నాడు (యోహాను 16:27).

నా ఆజ్ఞలను అంగీకరించి వాటిని గైకొనువాడే నన్ను ప్రేమించువాడు; నన్ను ప్రేమించువాడు నా తండ్రివలన ప్రేమింపబడును; నేనును వానిని ప్రేమించి, వానికి నన్ను కనబరచుకొందునని చెప్పెను. ఒకడు నన్ను ప్రేమించినయెడల నా మాట గైకొనును, అప్పుడు నా తండ్రి వానిని ప్రేమించును, మేము వాని యొద్దకువచ్చి వానియొద్ద నివాసము చేతుము (యోహాను 14: 21, 23)

రెండవ అనుకరణమును గమనించండి, యేసు నిబద్ధత లేని విశ్వాసులు తన మాటలకు కట్టుబడి ఉండడం మొదలుపెడితే వారికి ప్రత్యేకంగా దగ్గరౌతానని యేసు వారికి వాగ్దానం చేయడంలేదు. యేసు ఏమని వాగ్దానం చేస్తున్నారంటే ఏవరైన తనను ప్రేమించి తన మాటకు కట్టుబడి ఉండడం మొదలుపెడితే వారిని తన తండ్రి ప్రేమిస్తాడు. తన తండ్రితో కూడా ఆయన అట్టి వ్యక్తితో కలసినివసించును. ఇది తిరిగి జన్మించిన దానికి స్పష్టమైన నిదర్శనం. మరల పుట్టిన వారి యందు తండ్రియు కుమారుడును కలసి అంతర్లీనమైన పరిశుద్ధాత్మ ద్వారా నివశించుదురు (రోమా 8:9). కనుక మనకు మరల ఏమి కనబడుచున్నదనగా తిరిగి పశ్చాత్తాపడి యేసుకు విధేయత చూపటం మొదలు పెట్టిన వారే నిజంగా తిరిగి జన్మించిన వారు, మరియు వారే తండ్రి యొక్క **సమ్మతితో కూడిన ప్రేమను** పొందుదురు.

యేసు తప్పకుండా తనను నమ్మిన వారిపై **దయగల ప్రేమను** కలిగియుండును. వారు అవిధేయులైనప్పుడు వారు పాపములు ఒప్పుకొని ఇతరులను మన్నించగలిగినచో ఆయన

కూడ అట్టి వారిని మన్నించుటకు సిద్ధంగా ఉండును.

## ముగింపు

ఇదంతయు ఏమిచెప్పుచున్నదంటే దేవుడు పాపులను ప్రేమించిన విధంగా విధేయత కలిగిన పిల్లలను ప్రేమించడు. పాపులను **దయగల ప్రేమతోనే** ప్రేమించును మరియు ఈ ప్రేమ తాత్కాలికమైనది, వారు చనిపోయే వరకు మాత్రమే ఉండునది. దయగల ప్రేమతో వారిని ప్రేమించుచునే వారి ప్రవర్తన అసమ్మతంగా ఉండుట వలన ద్వేషించును. లేఖనములు కూడా ఇదే చెబుతున్నాయి.

మరోపక్క, తిరిగి జన్మించిన వారికంటే కూడా దేవుడు తన పిల్లలను ప్రేమించుచున్నాడు. ఆయన వారిని ***సమ్మతించే ప్రేమతో*** ప్రేమిస్తున్నాడు ఎందుకంటే వారు మారుమనస్సుపొంది దేవుని ఆజ్ఞలను పాటించుటకు ప్రయత్నిస్తున్నారు. వారు పరిశుద్ధతలో ఎదిగేకొలది, వారిని దయగల ప్రేమతో వారిని ప్రేమించటానికి కారణం తగ్గుతూ ఉంటుంది మరియు వారి పట్ల సమ్మతించే ప్రేమ ఎక్కువవుతూవుంటుంది వారు కోరుకునేది కుడా ఇదే.

దేవుని ప్రేమను వివరించటంలో ఈ ఆధునిక ప్రసంగీకులు మరియు బోధకులు తప్పుదోవ పట్టిస్తున్నారు అని చెప్పవచ్చు.

దేవుని ప్రేమను గురించి ఈ క్రింద ఇవ్వబడిన వాటిని వాక్యపు వెలుగులో పరశీలించండి:

1. దేవుడు ఇప్పుడు నిన్ను ప్రేమిస్తున్న దానికంటే ఎక్కువగా కాని లేదా తక్కువగా గాని నిన్ను ప్రేమించటానికి ఏమీ చేయలేవు.
2. దేవుడు నిన్ను ప్రేమించటం మానుకునేలా నీవు ఏమీ చేయలేవు.
3. దేవుని ప్రేమ షరతులు లేనిది.
4. దేవుడు అందరిని ఒకేలాగ ప్రేమిస్తాడు.
5. దేవుడు పాపిని ప్రేమిస్తాడు కాని పాపాన్ని ద్వేషిస్తాడు.
6. దేవుని ప్రేమను పొందుటకుకాని లేదా ఆ ప్రేమకు అర్హుడవగుటకు కాని నీవు ఏమీ చేయలేవు.
7. దేవుని ప్రేమ మన క్రియల మీద ఆధారపడి లేదు.

పైన చెప్పబడిన వ్యాఖ్యానాలు అన్ని తప్పుదోవ పట్టిస్తున్నాయి లేదా ఆబద్ధాలు, ఎందుకంటే అవి దేవుని ***సమ్మతించే ప్రేమను*** పూర్తిగా వ్యతిరేకిస్తున్నాయి మరియు ఆయన ***దయగల ప్రేమను*** తప్పుగా చూపిస్తున్నాయి.

పైన తెలపబడిన మొదటి విషయంలో, కొంతమంది విశ్వాసులు దేవుని ***సమ్మతించే ప్రేమ***ను ఎక్కువగా పొందటానికి ఒకటి చేయగలరు: వారు ఎక్కువ విధేయతగా ఉండగలరు. మరియు దేవుని ***సమ్మతించే ప్రేమ*** తగ్గటానికి మరొకటి చేయగలరు: అవిధేయత. దేవుడు వారిని ***ఎక్కువగా*** ప్రేమించటానికి పాపులు ఒకటి చేయగలరు: పశ్చాత్తాపం. అప్పుడు వారు దేవుని ***సమ్మతించే ప్రేమను*** పొందగలరు. మరియు దేవుడు వారిని తక్కువగా ప్రేమించటానికి

ఒకటి చేయగలరు: చనిపోవటం. అప్పుడు వారి పట్ల దేవునికున్న ఒకేఒక ప్రేమను పోగొట్టుకుంటారు, ఆయన ***దయగల ప్రేమ.***

రెండవ విషయంలో, ఒక క్రైస్తవుడు, తిరిగి పాపపు జీవితం అభ్యసించటం ద్వార, దేవుని ***దయగల ప్రేమను*** మాత్రమే అనుభవించుటకు అతడు తనకు తానుగా ఆ స్థితికి వస్తే అప్పుడతడు దేవుని ***సమ్మతించే ప్రేమను*** పోగొట్టుకుంటాడు.

మూడవ విషయంలో, దేవుని ***సమ్మతించే ప్రేమ*** ఖచ్చితంగా షరతులతో కూడుకొనివున్నది. మరియు ఆయన ***దయగల ప్రేమ*** కూడా ఒక వ్యక్తి సజీవంగా ఉండటం అనే షరతు మీద ఆధారపడియున్నది. మరణం తరువాత, దేవుని ***దయగల ప్రేమ*** అంతం అవుతుంది, కాబట్టి ఇది షరతులతో కూడుకున్నది ఎందుకంటే ఇది తాత్కాళికమైనది.

నాల్గవ విషయంలో, దేవుడు అందరిని ఒకేలాగా ప్రేమించడు అని ఖచ్చితంగా చెప్పవచ్చు, ఎందుకంటే అందరిని, పాపులు మరియు పరిశుద్ధులు, ఎక్కువగా లేదా తక్కువగా సమ్మతించడమో లేక సమ్మతించకపోవడమో చేస్తాడు.

అయిదవ విషయంలో, దేవుడు పాపులను ***మరియు*** వారి పాపములను ద్వేషిస్తాడు. అసలు ఇంకా చెప్పాలంటే ఆయన పాపులను ***దయగల ప్రేమతో*** ప్రేమిస్తాడు మరియు వారి పాపములను ద్వేషిస్తాడు. ***సమ్మతించే ప్రేమను*** బట్టి చూస్తే ఆయన వారిని ద్వేషిస్తున్నాడు.

ఆరవ విషయంలో, ఎవరైన దేవుని ***సమ్మతించే ప్రేమను*** ఖచ్చితంగా పొందగలరు మరియు పొందాలి. కాని ఎవ్వరు ఆయన ***దయగల ప్రేమను*** సంపాదించలేరు ఎందుకంటే అది షరతులతో లేనిది.

ఆఖరిగా ఏడవ విషయంలో, దేవుని ***దయగల ప్రేమ*** క్రియల మీద ఆధారపడివుండదు, కాని దేవుని ***సమ్మతించే ప్రేమ*** క్రియల మీద ఖచ్చితంగా ఆధారపడివుంటుంది.

బైబిలులో వ్రాసిన ప్రకారంగా శిష్యులను తయారుచేసే బోధకుడు దేవుని ప్రేమను సరియైన రీతిలో చెప్పాలి ఎందుకంటే అతను ఎవరిని మోసం చేయకూడదు. దేవుడు ఎవరినైతే ***సమ్మతిస్తూ ప్రేమిస్తాడో*** వారు మాత్రమే పరలోకం వెళతారు, మరియు ఎవరైతే నూతనంగా జన్మించారో మరియు యేసుకు విధేయత చూపిస్తారో వారిని మాత్రమే దేవుడు ***సమ్మతిస్తూ ప్రేమిస్తాడు.*** శిష్యులను తయారుచేసే బోధకుడు ఎప్పుడు మనుష్యులను పరిశుద్ధతలో నుంచి తీసివేసే బోధ చెప్పడు. అతని లక్ష్యం మరియు దేవుని లక్ష్యం ఒకటే, ఏమనగా క్రీస్తు ఆజ్ఞలన్నిటిని పాటించే శిష్యులను చేయడం.

